# ఉద్యోగులు తమ ఆదాయ, వ్యయ వివరాలను సకాలంలో సమర్పించాలి

కలెక్టర్ అనుదీప్



2లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 07, జనవరి 2023 16 పేజీలు



## కందాళను ఎవరూ కదిలించలేరు

మోడీ బినామీలొచ్చినా ఏం చేయలేరు

కందాళ.. సీఎంకు చాలా సన్నిహితుడు

పాలేరు నుంచి తిరిగి కందాళ పోటీ

: మంత్రి ప్రశాంత్‌రెడ్డి

10కి 10 సీట్లు గెలిపించి సీఎంకు కానుకగా ఇద్దాం: మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త

పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డిని ఎవరూ కదిలించలేరని మోడీ బినామీలొచ్చినా ఏం చేయలేరని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కందాల సీఎం కేసీఆర్‌కు చాలా సన్నిహితులని, పాలేరు నుంచి తిరిగి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆయనే పోటీ చేస్తారని ప్రకటించారు. లెఫ్ట్ పార్టీలతో పొత్తులు ఉంటాయని పాలేరులో బీఆర్ఎస్, లెఫ్ట్ పార్టీల పొత్తులో భాగంగా పాలేరు సీపీఎంకు కేటాయిస్తారని జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో ఖమ్మం రూరల్ మండలం రామన్నపేటలో జరిగిన బహిరంగ సభలో ఆయన చేసిన

2లో..



## పద్దులు సిద్ధం

బిఆర్ఎస్ అసమ్మతులపై నివేదిక


ద్వితీయ శ్రేణి లీడర్ల సిఫార్సులకు చెక్

క్యాడర్‌లో ఆందోళన

అశ్వారావుపేట-ప్రభాతవార్త

రాష్ట్రంలో రాజకీయ సమీకర ణల వేగం ఊపందుకున్న పరిస్థితుల్లో, అధికార బిఆర్ఎస్ లోని ఓవర్గపు క్యాడర్‌కి దిక్కుతోచని స్థితి దాపురించింది. వీరంతా మండల-గ్రామ స్థాయిల్లో ఏదో ఒక నాయకుణ్ణి నమ్ముకుని ఉంటారనే విషయం తెలిసిందే. ఐతే ఆ నాయకుల్లో అనేకమంది మొన్న జనవరి 1న పాలేరు-ఖమ్మ ం భోజనాలకు హాజరవ్వడంతో, ఒక్కసారిగా వాతావరణం తిరగబడింది. అప్పటిదాకా కెసిఆర్ కు అనుకూలంగానే రాజకీయాలు నెరుపుతున్నారనే ఆలోచనలతో, ఈ లీడర్లకు వారిని నమ్ముకుని తిరుగుతున్న కార్యకర్తలకు ఏదో కాస్త ప్రభు త్వంతో సం బంధాలు న్నాయన్న భావనల్లో మనుగడ సాగించేవారు.

2లో...



## నేడే దరఖాస్తుకు.. తుది గడువు



మరి పోర్టల్ లింకు తెరుచుకునేదెప్పుడో?

కొత్త పట్టాదారులు దరఖాస్తుకే పరిమితం

కొత్త పట్టాదారుల నమోదుకు తెరుచుకోని లింకు

నేటితో ముగియనున్న దరఖాస్తు గడువు

వ్యవసాయ విభాగం, ఖమ్మం, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రైతుబంధు పథకం ద్వారా పంట పెట్టుబడి సాయాన్ని అందిస్తుంది. ప్రతి సంవత్సరం రెండు విడతల్లో రూ. 5 వేల చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. గత నెల డిసెంబర్ 28 నుండి విడతల వారీగా ఎకరం భూమి నుండి ప్రారంభించి ప్రస్తుతం నాలుగు ఎకరాలకు సంబంధించి నగదు జమ చేస్తున్నారు. ఈ క్రమంలో కొత్త వారికి సైతం సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో జనవరి 7లోపు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించింది.

2లో...

## బాలల సంరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి

జిల్లా ఎస్పీ వినీత్



16లో...

*కొత్తగూడెం క్రైం, జనవరి 6 - ప్రభాతవార్త:*

ఆపరేషన్ స్మైల్ ద్వారా బాలల సంరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆపరేషన్ స్మైల్ 9లో భాగంగా డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, లేబర్ డిపార్ట్‌మెంట్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, పోలీసులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో సాధారణ ప్రసవాలు జరిపించండి

టెలీ కాన్ఫరెన్స్‌లో మంత్రి హరీశ్‌రావు

15లో...

## నేడు జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా

ఏర్పాట్లను పరిశీలించిన హెల్త్ డైరెక్టర్ గడల



2లో...

# కందాళను ఎవరూ కదిలించలేరు

(మొదటి పేజీ తరువాయి..)

నమ్ముతుంది. ఆ బంధం కొనసాగించాలని, బీజేపీ ప్రమాదాన్ని నివారించాలంటే తెలంగాణలో బలంగా ఉన్న బీఆర్ఎస్‌తో కలిసి నడవాలని లెఫ్ట్ పార్టీలు దృఢమైన అభిప్రాయంతో ఉన్నాయి. అయితే కమ్యూనిస్టులు కోరే చోట బీఆర్ఎస్ అభ్యర్థులు సిట్టింగ్‌లుగా ఉండటం వారే పోటీ చేస్తారని ప్రకటించడం వల్ల క్యాడర్‌లో ఆయోమయం నెలకొనే అవకాశాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.

ఇదే సభలో పాల్గొన్న జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న 10 సీట్లకు 10 గెలవాలని అందుకు కార్యకర్తలు కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా అభ్యుదయ ఉద్యమాలకు, వామపక్ష రాజకీయాలకు నెలవైన జిల్లా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వం కలిగిన జిల్లా ఇక్కడ మత రాజకీయాలకు తావులేదన్నారు. తెలంగాణ ఉద్యమ నిర్మాత, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ దేవంలోనే నెంబర్‌వన్‌గా ఉందని, అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని బీఆర్ఎస్ అన్ని రాష్ట్రాలకు విస్తరిస్తుందని కేసీఆర్ తీసుకున్న నిర్ణయంతో మనమంతా భాగస్వాములమై ఆయనకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. పాలేరు నియోజకవర్గంలో కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాల్లో రోడ్లు, బ్రిడ్జిలకు మంత్రులు ప్రశాంతరెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్‌లు శంకుస్థాపన చేశారు. బహిరంగ సభలో ఎమ్మెల్యేలు వద్దిరాజు రవిచంద్ర, నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య, ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, రూరల్‌ఎంపీపీ బెల్లం ఉమా, బెల్లం వేణు తదితరులు పాల్గొన్నారు.

# పద్దులు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

కానీ ఇప్పుడు అది లేదు. ఈ విభాగమంతా త్రిశకుస్వర్గంలో వేలాడుతున్నది. డొంకతిరుగుడు లేకుండా సూటిగా చెప్పాలంటే..,పొంగులేటి-తుమ్మల విందులకు హాజరైన మండల-గ్రామ స్థాయిల పెద్దలకు ఇకపై పార్టీలో ఏవిధమైన ప్రాధాన్యత ఉండబోవడంలేదనే వార్తలు బయటకు వస్తున్నాయి. ఓ కీలక ప్లాట్‌పాం నుంచి తదనుగుణమైన ఒక జాబితాని సిద్ధంచేసి అగ్రజులకు చేరవేసినట్లు తెలుస్తున్నది. ఇందులో స్థానం సంపాదించిన వారి అనుచరులెవ్వరికీ, ఇకపై ప్రభుత్వ పథకాల్లో కాలు-వేలు పెట్టే అవకాశం లేదనే తేలిపోతున్నది. వాస్తవానికి అధికార పార్టీ కార్యకర్తలకు గతంలో (కాంగ్రెస్ హయాంలో) ఏదోఒక ఆర్థిక వెసులుబాటు ఉండేది. ఇందిరమ్మఇళ్ళు, పెన్షన్లు ఇప్పించడం, ఇలా కొన్ని వ్యాపకాలతో ఖర్చులకైనా సంపాదించుకునేవారు. కానీ 2014లో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక, సగటు కార్యకర్తకు పైసా ఆదాయం లేకుండా పోయింది. ఈవిషయంమీద వీళ్ళంతా చాలా ఏళ్ళుగా అసంతృప్తితో ఉన్నారు. ఐతే కొన్నినెల్ల క్రితం ప్రభుత్వం "దళితబంధు" పథకం ప్రకటించడంతో..,దీన్ని ఆసరాగా చేసుకుని కార్యకర్తలు కొందరయినా, ఆర్థికంగా వెసులుబాటుని కల్పించుకున్నారనేది బహిరంగ రహస్యం. మంజూరుకోసం పెద్దఎత్తున పైరవీలు ముమ్మరంగా నడిచాయి. తమకు అనుకూలంగా ఉన్న చాలామంది లబ్ధిదారులకు మండల-గ్రామాల ద్వితీయ శ్రేణి నాయకులు మేలు చేసుకోగలిగారు. నజరానాలు దండిగా చేతులు మారినట్లు ప్రచారం జరిగింది.

**లీడర్లకు చెక్ పెట్టేశారా ?**

ఇలాంటి పరిస్థితుల్లో బిఆర్ఎస్‌లో నాయకులుగా చెలామణి అవుతూ, తమ అనుచరగణానికి ప్రభుత్వ పథకాల్లో భాగస్వామ్యం కల్పిస్తూ, కథ నడుపుతున్న తరుణంలో ఉన్నట్టుండి రాజకీయ తలరాతలు మారిపోయాయి. పొంగులేటి-తుమ్మల సమావేశాలకు హాజరైన వారి జాబితా తయారయిపోవడంతో..,ఇష్టమున్నా లేకున్నా, బిఆర్ఎస్ నే అంటిపెట్టుకుని కెసిఆర్ భక్తులుగా మిగిలిపోయిన లీడర్ల పని ఇప్పుడు సులువయింది. మొన్నటిదాకా మండల-గ్రామ స్థాయిల్లో లీడర్ల సంఖ్య అధికంగా ఉండేది. దీంతో విపరీతమైన పోటీ తప్పేదికాదు. ఇప్పుడు సగంమందికి పైగా నాయకులు బిఆర్ఎస్‌కి ఇలా దూరమైపోవడంతో, ఆ పార్టీలోనే మిగిలిపోయిన వారికి హాయిగా ఉంది. తమవాళ్ళకి ఎంతమందికంటే అంతమందికి పథకాలు ఇప్పించుకోవచ్చు. ప్రస్తుతం మళ్ళీ దళితబంధు సీజన్ వచ్చింది. బిఆర్ఎస్, లేదా ఎంఎల్ఎ మెచ్చా నాగేశ్వరరావు అభిమానాలుగా చెలామణి అవుతున్న నాయకులకు అడ్డంకి లేకుండా పోయింది. వారికి నచ్చినవారికి నచ్చినట్లు ఎన్నంటే అన్ని యూనిట్ల దళితబంధులు ఇచ్చుకునే సావకాశం దక్కింది. తిరుగుబాటు క్యాడర్‌గా ముద్ర పడ్డ కార్యకర్తలు-వాళ్ల లీడర్లకు ఇకపై ఏవిధమైన ప్రాధాన్యత ఇవ్వరాదని ఇప్పటికే కీలక స్థాయిలో నిర్ణయం అయిపోయినట్లు తెలుస్తున్నది. వీరి కదలికలమీద కూడా నిఘా పెట్టమన్నట్లు ప్రచారం జరుగుతున్నది. మరి ఇదెందుకో తెలియదు. కాగా సొంత ఇళ్ళ స్థలం ఉన్నవారికి అందులో ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం రూ.3లక్షలు ఇస్తుందంటూ కార్యకర్తలు హడావిడి చేస్తున్నారు. ఒకవేళ ఈ పథకం అమలులోకి వచ్చినా కూడా..,అసమ్మతి నాయకుల శిబిరాల్లోని కార్యకర్తలందరికీ నిరాశ తప్పేలా లేదు. చాలామంది కార్యకర్తలు ప్రభాతవార్త వద్ద దీనిపై తమ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణా పోరాటానికి జీవితాలను అర్పించి, తీరా ప్రభుత్వం వచ్చాక గడచిన ఎనిమిదేళ్ళుగా ఏదోరోజు ఏదో ఒక లబ్ధి దొరక్కపోతుందా అని ఎదురు చూశామని, చివరికి ఇలా అసమ్మతి వాదులుగా ముద్రలు వేయించుకుని, అన్నింటికీ వెలివేయబడ్డామని, మా జీవితాలు ఇక ఇంతేనంటూ కొందరు వాపోతుంటే..,జాలిపడటం తప్ప ఎవరేం చేయగలరు ?

# నేడే దరఖాస్తుకు తుది గడువు

(మొదటి పేజీ తరువాయి..)

క్లస్టర్ల పరిధిలో వ్యవసాయశాఖ అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అయితే సంబంధిత పోర్టల్ తెరుచుకోకపోవడంతో అయోమయానికి గురవుతున్నారు.

**డిసెంబర్ 20 వరకు కొత్తగా పట్టా ఉన్నవారే అర్హులు...**

వానాకాలం తరువాత భూముల క్రయవిక్రయాలు, యాజమాన్య హక్కుల బదిలీలు, వారసత్వ పట్టాల మార్పిడి చేసిన వారు పథకానికి అర్హులుగా గుర్తించారు. 2022 డిసెంబర్ 20 వరకు కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు పొందిన వారిని అర్హులుగా స్పష్టం చేసింది. దీంతో ఎంతో మంది ముందుకొచ్చి దరఖాస్తు పత్రాలు సమర్పిస్తున్నారు. నేటితో గడువు ముగియనుంది. సంబంధిత పోర్టల్ మాత్రం ఇప్పటి వరకు తెరుచుకోకపోవడంతో ఆ దరఖాస్తులను అధికారులు అలాగే పెట్టేశారు.

**పోర్టల్ తెరుచుకోక...ముందడుగు పడక**

పెట్టుబడి సాయం పంపిణీకి ప్రభుత్వం ప్రత్యేకంగా రైతుబంధు పోర్టల్‌ను రూపొందించింది. ప్రారంభంలో సీసీఎల్ అధికారులు ఇచ్చిన సమాచారాన్ని నేరుగా నిక్షిప్తం చేసి ఖాతాల్లో నగదు జమ చేశారు. గతంలో ధరఖాస్తుదారుల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఏఈవోలు ట్యాబ్‌లో నమోదు చేసేవారు. ఇందుకు ప్రత్యేక లాగిన్ కేటాయించారు. ఈసారి ధరఖాస్తు గడువు ముగింపుకు రెండు రోజులే ఉన్నా పోర్టల్ మాత్రం ఇంత వరకు తెరుచుకోకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ముందడుగు పడడం లేదు. రైతుల్లో అయోమయం నెలకొంది.

# ప్రభుత్వ ఆస్తులను అమ్ముతున్న కేంద్రం

## ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి6 ప్రభాతవార్త :**

ఏదైనా కార్యక్రమం తలపెట్టినప్పుడు దానిని జయప్రదం చేయాలనే సంకల్పం ఉండాలని ఎమ్మెల్సీ కడియంశ్రీహరి, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ అన్నారు. మండలంలోని నమిలిగొండ గ్రామశివారున కడియం ఫౌండేషన్ సౌజన్యంతో కడియం యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా మెగా క్రికెట్ క్రీడల పోటీల ముగింపు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడుతూ గడిచిన మూడు సంవత్సరాల నుంచి ధర్మసాగర్, జఫర్‌గడ్, స్టేషన్‌ఘన్‌పూర్ మెగా క్రికెట్ క్రీడలపోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. దేశంలో యువత 50శాతం ఉన్నారని యువతను కేంద్ర ప్రభుత్వం ఉపయోగించుకుంటే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం యువతకు సంవత్సరానికి రెండుకోట్లఉద్యోగాలు ఇస్తామని చెప్పితే ఎనిమిది సంవత్సరాలకు పదహారు కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి కానీ పదహారు లక్షలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. సీఎంను విమర్శించే నైతిక హక్కు ఎవరికి లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ క్రీడలకు ప్రాముఖ్యత ఇస్తుందని, యువత పెడదారిని పట్టకుండా కేసీఆర్‌ను దృష్టిలో ఉంచుకుని ఐదేళ్లక్రితం ఏర్పాటు చేసిన కడియం ఫౌండేషన్ ద్వారా క్రీడాపోటీలు నిర్వహించడంతోపాటు నిరుపేదలకు సహకారం అందించడం జరుగుతుందన్నారు. అనంతరం పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన కంచనపల్లి టీమ్‌కు రూ.50వేల నగదుతోపాటు ట్రోఫీ, ద్వితీయ బహుమతి సాధించిన ధర్మసాగర్ టీమ్‌కు రూ.30వేల నగదుతోపాటు ట్రోఫీ అందచేశారు. కార్యక్రమలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, మాజీ మార్కెటన చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, లింగారెడ్డి, ఎంపీటీసీలు రజాక్, బూర్ల లతాశంకర్, గన్ను నర్సింహులు, పీఏసీఎస్‌చైర్మన్ తీగల కరుణాకర్‌రావు పాల్గొన్నారు.

# ఉద్యోగులు తమ ఆదాయ, వ్యయ వివరాలను సకాలంలో సమర్పించాలి

## - జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

**కొత్తగూడెం, జనవరి 6 – ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఉద్యోగులు తమ ఆదాయ, వ్యయ వివరాలను సకాలంలో సమర్పించాలని కలెక్టర్ అనుదీప్ అన్నారు. శుక్రవారం కొత్తగూడెం క్లబ్‌లో ఆదాయపు పన్ను శాఖ ఆధ్వర్యంలో అన్ని శాఖల జిల్లా అధికారులకు టీడీఎస్, ఈ ఫైలింగ్, ఆదాయ వ్యయ పట్టికలు రూపకల్పన తదితర అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతీ ఉద్యోగి తన యొక్క ఆదాయ, వ్యయ వివరాలతో పాటు క్రమం తప్పక సకాలంలో టీడీఎస్ చేపించాలని, సకాలంలో టీడీఎస్ చేపించక పోవడం వల్ల ఆదాయపు పన్ను శాఖ నుంచి నోటీసులు జారీ చేయబడతాయని, తద్వార న్యాయపరమైన ఇబ్బందులను కూడా ఎదర్కోవాల్సి ఉంటుందని ఉంటుందని అన్నారు. జిల్లా అధికారులకు బడ్జెట్‌పై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, బడ్జెట్ రూపకల్పన వచ్చే ఆదాయంపైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. వచ్చే రాబడిని బట్టి అధికారులు ఖర్చులు పక్కాగా చూపాల్సి ఉంటుందని, లేకపోతే ఆడిట్ అభ్యంతరాలు వస్తాయని అన్నారు., నిర్లక్ష్యం వల్ల సకాలంలో టీడీఎస్ చేయకుండా తెలియదని చెప్తే చట్టం ఒప్పుకోదని, అంతవరకు వెళ్లకుండా చట్టరీత్యా మనం చెల్లించాల్సిన పన్నులను సకాలంలో చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వినీత్, ఆదాయపు పన్ను శాఖ ఉప కమిషనర్ డాక్టర్ సుధాకర్ నాయక్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆదాయపు పన్ను శాఖ అధికారులు బాలరాజు, సింగరేణి జీఎం శ్రీనివాసరావు, అన్ని శాఖల జిల్లాక అధికారులు పాల్గొన్నారు.

# నేడు జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా

**కొత్తగూడెం, జనవరి 6 – ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆద్వర్యంలో శనివారం మెగా జాబ్‌మేళా ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు చైర్మన్, హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు అన్నారు. భారీ సంఖ్యలో నమోదైన రిజిస్ట్రేషన్లు, దాదాపు 6500పైగా రిజిస్ట్రేషన్ నమోదు, 700 పైగా పీజీ అభ్యర్థులు, 2300 పైగా డిగ్రీ అభ్యర్థులు, 1600 పైగా ఇంటర్ అభ్యర్థులు, 1100 పైగా ఐటీఐ, డిప్లమా అభ్యర్థులు, 800 పైగా పదో తరగతి అబ్యర్థులు పాల్గొంటారని అన్నారు. ఇప్పటికే జాబ్ మేళాలో నమోదు చేసుకోని వారు కూడా నేరుగా జబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగం సంపాదించే అవకాశం ఉందని నిర్వాహకులు వెల్లడించారు.

# ఫాం ఆయిల్ పంటల విస్తరణతోనే రైతులు బలోపేతం

## జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, జనవరి 06, ప్రభాతవార్త:**

జిల్లాలో రైతులు ఫాం ఆయిల్ పంటల విస్తరణ చేస్తేనే బలోపేతమవుతారని జిల్లా కలెక్టర్ కె. శశాంక తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఫాం ఆయిల్ పంట విస్తరణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫాం ఆయిల్ పంట విస్తరణకు అధికారులు చర్యలు తీసుకోవాలని మంచి ఆదాయం వచ్చే పంట అని వరి, పత్తి వంటి పంటలను ప్రభుత్వం తగ్గిస్తుందని, ఆదాయాన్ని వచ్చే ఫాం ఆయిల్ పంటలను సాగు చేయాలన్నారు.

దేశవ్యాప్తంగా నూనె కొరత ఏర్పడడంతో ఫాం ఆయిల్ పంటలపై దృష్టి సారించిందని అందులో రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లాలోని ఫాం ఆయిల్ సాగుకోసం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకొని సర్పంచులు, ఎంపీటీసీలతో రైతులకు ఫాం ఆయిల్‌పై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఛత్రునాయక్, జిల్లా ఉద్యానవన శాఖాధికారి సూర్యనారాయణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**-హెల్మెట్ పెట్టుకొని ఉంటే బతికేవాడు..**

**-మణుగూరు పోలీసులు**

*మణుగూరు రూరల్, ప్రభాతవార్త:*

అతివేగం ప్రమాదకరం అని పోలీసులు, స్నేహితులు, అధికారులు చెబుతూనే ఉంటారు.. అయిన కొందరు పట్టించుకోకుండా ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు-కొత్తగూడెం ప్రధాన రహదారి గుట్ట మల్లారం వద్ద శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో చెన్నూరి బాబురావు(55) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు బాబురావు హనుమాన్‌టెంపుల్ తన ఇంటి వద్ద నుంచి ద్విచక్రవాహనంపై మణుగూరు వస్తున్న



క్రమంలో గుట్ట మల్లారం ప్రాంతంలో ముందు వెళ్లతున్న ఆటోను ఓవర్ చేసే ప్రయత్నంలో బైక్ అదుపు తప్పి పక్కనే ఉన్న మరో ట్రాలీ ఆటోను ముందు నుండి బలంగా ఢీకొట్టింది. దీంతో తలకు తీవ్రగాయాలతో రోడ్డు మీద అపస్మారక స్థితిలో బాబురావు పడిపోయాడు. సమాచారం తెలుసుకున్న మణుగూరు పోలీసులు క్షతగాత్రుడిని హుటాహుటిన 108లో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో బాబురావు మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మృతి చెందిన ద్విచక్ర వాహనదారుడు బాబురావు తలకు హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాపాయం తప్పేదని పోలీసులు తెలిపారు. ప్రతి ఒక వాహనదారుడు హెల్మెట్ ధరించి ప్రమాదాలు నివారించాలని పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టంకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# యాసంగి వరి నారుమడులను పరిశీలించిన ఏవో తారాదేవి

*కామేపల్లి, ప్రభాతవార్త:*

కామేపల్లి గ్రామంలో యాసంగి వరి నారుమడులను మండల వ్యవసాయ అధికారి భూక్యా తారాదేవి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నారుమడిలో సస్యరక్షణ కొరకు రైతులకు ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో నారుమళ్ళల్లో అగ్గి తెగులు ఆశించే అవకాశం కలదు. నివారణకు ట్రైసైక్లోజోల్+ మాంకోజెబ్ 2.5గ్రాం. లేదా ఐఒప్రొథయోలెన్ 1.5మి.లీ లేదా కాసుగామైసిన్2.5మి.లీ లీటరు నీటికి కలిసి పిచికారి చేయాలి. నారుమడిలో సస్యరక్షణకుగాను నారుపీకే 7610రోజుల మయుందు కార్బొఫ్యూరాన్ 3జి 800గ్రాములు ఒక ఎకరానికి సరిపోయే నారుమడిలో వేయాలి. వరిలో జింకులోప నివారణకు లీటరు నీటికి 2గ్రామం జింకు సల్ఫేట్ మందును కలిపి పిచికారి చేయాలి. చౌడునేలల్లో జింకు పిచికారి



తప్పనిసరిగా చేయాలి. వరి నాటిని 3 -5రోజులలోపు ఎకరానికి బ్యూటాక్లోర్ 1-1.5లీ. లేదా ప్రెటిలాక్లోర్ 500-600మి.లీ. లేదా ఆక్సా డయార్టిల్జి 35-40గ్రా. లేదా బెన్ సల్ఫ్యూరాన్‌మిథైల్+ప్రెటిలాక్లోర్ 4కిలోలు లేదా పైరజోసుల్ఫ్యూరాన్ ఈథైల్-ప్రెటిలాక్లోర్ 4కిలోలునాటిన 8-10రోజులలోపు పైరజోసుల్ఫ్యూరాన్ ఇథైల్ 80-100గ్రామ. 20కిలోల ఇసుకలో కలిపి చల్లుకోవాలి. వరి వెదజల్లినల్లి 15-20రోజులకు వెడల్పాకు, తుంగజాతి కలుపు నివారణకు ట్రాయిఫామెన్+ఇ



థాక్సీ సుల్ఫ్యూరాన్ 90గ్రాముల ఎకరాకు పిచికారి చేసుకోవాలి. వరి నాటిన 15-20 రోజులు మధ్య గడ్డిజాతి, వెడల్పాకు కలుపు నివారణకు ఉధృతిని బట్టి బిస్‌పైరిబాక్ సోడియం 100-200మి.లీ ఎకరాకు పిచికారి చేసుకోవాలి. నాటిన 25-30 రోజులు మధ్య వెడల్పాకు కలుపు నివారనఖు 2,4డి సోడియం సాల్ట్ 400ల్గ్రా. మందను ఎకరాకు పిచికారి చేయాలి. ఈ కార్యక్రమంలో క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి వేదిత, రైతులు బానోత్ నరేష్, కంపసాటి సురేషన, మరికంటి రమేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో రాష్ట్ర స్థాయి మహా మేధా జికె టెస్ట్

*కామేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అక్షర నిర్మాణ్ పౌండేషన్ ఆధ్వర్యంలో హెచ్‌ఎం ఎం.ఉమాశంకర్ సారధ్యం లో శుక్రవారం రాష్ట్ర స్థాయి మహా మేధా జికె టెస్ట్ నిర్వహించారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కొరకు ఈ టెస్ట్‌ను నిర్వహించారు. టెస్ట్‌ను హెచ్‌ఎం ఎం.ఉమాశంకర్ ప్రారంభించారు. పిడి సుధాకర్,



ఉపాధ్యాయులు కృష్ణనాయక్, శంకర్, ఎం. రమణ, ప్రపుల్లకుమారి, శ్రీకాంత్, మణిబెన్‌కుమారి, శోభారాణి, విజయశ్రీ, సీతారామిరెడ్డి, హనుమంతు లు టెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసి వారిప్రతిభను కొనియాడారు. విద్యార్థులు విద్యారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించి ఆదర్శంగా నిలవాలని కోరారు. పోటీతత్వంను పెంపొందించుకుని ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

## మెగా వాలీబాల్ టోర్నమెంట్

*పినపాక ప్రభాతవార్త:*

పాత్రికేయులు ప్రజా సమస్యలను వెలికి తీయడమే కాకుండా వాటి పరిష్కారానికి కృషి చేస్తూ మరోపక్క యువత పెడదావ పట్టకుండా క్రీడల వైపు వారి మనసును మళ్ళించి ఒక ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పే విధంగా కృషి చేయడం అభినందనీయమని ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు అన్నారు. పినపాక ప్రెస్ క్లబ్ నిర్వహిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ.. క్రీడాకారులు గెలుపు ఓటమితో సంబంధం లేకుండా క్రీడాస్ఫూర్తితో మెలగాలని సూచించారు. ఇ బయ్యారం క్రాస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్‌కు విచ్చేసిన డీఎస్పీ రాఘవేంద్రరావు మాట్లాడుతూ.. క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీయడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి మనిషి తప్పకుండా తమకు నచ్చిన ఏదో ఒక క్రీడా వ్యాపకాన్ని అలవర్చుకుని ఒక మంచి అహ్లాదకరమైన వాతావరణంలో



జీవించాలని సూచించారు. పినపాక ప్రెస్ క్లబ్ సభ్యులు ఎంతో సమయానిన కేటాయించి వ్యయప్రయాసలకు ఓర్చి భద్రాద్రి, ములుగు జిల్లాల నుంచి వాలీబాల్ టోర్నీలో 110 టీములతో క్రీడలు నిర్వహిస్తున్నం దుకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, స్థానిక సర్పంచ్ కోరం రజిని, తహసీల్దార్ ఉషాశారదా, ఎఫ్‌ఆర్‌ఓ తేజస్వి, ఇ బయ్యారం సిర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్, ఎస్సై టివిఆర్ సూరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సతీష్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు చింతపంటి సత్యం, కాయం శేఖర్, పీఏ సీఎస్ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భవానిశంకర్, వాసుబాబు, లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు ముక్కు వెంకట నరసారెడ్డి, బుల్లిబాబు, శ్రీరామ్ హాస్పిటల్స్ డైరెక్టర్ శ్రీరామ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తోట గంగాధర్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు రమణ, బూర శంకర్, ప్రధాన కార్యదర్శి శ్రీరాంబ్రహస్పతి, ఉపాధ్యక్షులు కట్టా శ్రీనివాసరావు, ట్రెజరర్ గంగాధర్‌రెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షులు భరత్, నాగేందర్, మహిళా ప్రధాన కార్యదర్శి సున్నం శ్రీలత, సహాయ కార్యదర్శి లక్ష్మణ్, క్రీడా విభాగం సారయ్యా, గుమాసు శంకర్, బొగ్గం రమేష్, రామకృష్ణ, వినయ్, రమేష్, నరేష్, లవకుమార్, విజయ్, భాస్కర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## దళిత న్యాయవాది ఇంటిపై దాడి అమానుషం


### నేడు రౌండ్‌టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి



*ఖమ్మం, ప్రభాతవార్త*

ఇటీవల ఒక ప్రైవేటు అపార్టుమెంట్‌లోని దళిత లాయర్ గోపోజు మోజెస్ క్రిస్టఫర్ -అనురాధ దంపతులపై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఉమ్మడి ఖమ్మంజిల్లా ఫోరం కన్వీనర్ డాక్టర్ కె.వి.కృష్ణారావు తెలిపారు. శుక్రవారం ఇక్కడ జరిగిన ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈదాడి ని ఖండిస్తూ శనివారం దయం 10 గంటలకు అంబేద్కర్ భవనంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి ఎస్‌సి, ఎస్‌టి, బిసి , మైనార్టీ నాయకులు, ఆల్ పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు నాయకులు హాజరుకావాల్సిందిగా ఆయన కోరారు. ఆదిపత్యకులాలు ఈ విధంగా దాడులు చేయడం సరైందికాదన్నారు. క్రిస్టఫర్ తండ్రి ఎక్స్ సర్వీస్ మెన్ అని, ఈ దంపతుల న్యాయవ్యవస్థకు చెందిన వారు కనుక వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అగ్రకులం అనే అహంకారంతో ఈ విధంగా భౌతిక దాడులు చేస్తుంటే చూస్తు ఊరుకోమన్నారు. ఈ సమాజంలో దళిత న్యాయవాదులకే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని బాధితులకు న్యాయం చేసి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ సమావేశంలో గుంతేటి వీరభద్రం, విజయ్‌చ ప్రభాకర్, శ్రీను, ఎస్‌కె నజీమా, అబ్దుల్‌రహమాన్, భద్రునాయక్, ఉపేందర్, సతీష్, వీరన్న పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో పూరి గుడిసె దగ్ధం



*కరకగూడెం, ప్రభాతవార్త:*

విద్యుదాఘాతంతో పూరి గుడిసే దగ్ధమైన సంఘటన మండలంలోని చొప్పాల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. మండలంలోని చొప్పాల గ్రామానికి చెందిన మెంతని బాబు పూరి గుడిసే ప్రమాదవ శాత్తు విద్యుదాఘాతంతో దగ్ధం కావడంతో ఇంట్లో ఉన్న బియ్యం, వస్తువులు, డబ్బులు, తధితర సామాగ్రి కాలి బూడిద అయ్యింది, విషయం తెలుసుకున్న రెవిన్యూ అధికారి బొండెబోయిన రాజు చొప్పాల గ్రామానికి వెళ్లి యజమానిని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను తెలుసు కున్నారు. తక్షన ప్రభుత్వ సహాయం క్రింది 25 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు అందజేశారు. అలాగే ఉన్నాతాధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి డబుల్ బెడ్రూమ్ వచ్చే విదంగా కృషి చేస్తాని హామీ ఇచ్చారు.

## నమ్మించి మోసం చేసిన బంధువు

### వాహనం, సామగ్రితో పరార్

*అశ్వారావుపేట రూరల్, జనవరి 6 ప్రభాతవార్త:*

బంధువు వద్ద నమ్మకంగా ఉంటూ అతని లేని సమయంలో దస్తావేజులు, సామగ్రి, వాహనం దొంగిలించి ఓ వ్యక్తి పరారయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని నెహ్రూనగర్‌లో నివాసం ఉంటున్న తొర్లపాటి సాంబశివరావు అనే వ్యక్తి వద్ద తన దగ్గర బంధువు అయిన వడ్లగూడెంకు చెందిన గోరింకల లక్ష్మినారాయణ గత పదిరోజులుగా ఉంటున్నాడు. ఎంతో నమ్మకంగా లక్ష్మినారాయణ ఉంటున్న నేపథ్యంలో సాంబశివరావు బయటకు వెళ్ళిన సమయం చూసి ఇంటి స్థలానికి చెందిన దస్తావేజులు, డిస్కవరీ ద్విచక్రవాహనం, కరెంట్ డ్రిల్ మిషన్, స్లాబ్ కట్టర్, వాల్ కటింగ్ మిషన్ పట్టుకొని డిసెంబర్ 31న పారిపోయాడు. అప్పటి నుండి సాంబశివరావు అతని కోసం గాలించగా ఫలితం లేక పోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ రాజేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ స్కీంలకు బడ్జెట్ కేటాయింపులు చేయాలి



**చర్ల, ప్రభాతవార్త :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐసీడీఎస్ మధ్యాహ్న భోజన పథకం ఆశా ఎన్ఆర్‌హెచ్ఎం ఐకేపీ గ్రామీణ ఉపాధి హామీ పథకం తదితర ప్రజా అనుకూల స్కీములకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో తగినన్ని నిధులు కేటాయించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. సీఐటీయూ అఖిలభారత కమిటీ పిలుపుమేరకు స్కీం వర్కర్ల ఆధ్వర్యంలో చర్ల మండల కేంద్రంలో సీఐటీయూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కే.బ్రహ్మాచారి మాట్లాడుతూ .. ప్రభుత్వం స్కీముల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రధర్శిస్తుందని, బడ్జెట్‌లో కోత పెడుతుందని విమర్శించారు. ప్రభుత్వ స్కీములు పటిష్టంగా అమలు జరిగితేనే ప్రజలకు మెరుగైన పౌరసేవలు అందుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణ వల్ల ఐకేపీ ద్వారా డ్వాక్రా గ్రూపులు నిర్వహించి ప్రజల నుండి సేకరించిన పొదుపు డబ్బు మొత్తం కార్పొరేట్ అధిపతుల చేతుల్లోకి వెళుతుందని, ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు పెను ప్రమాదాన్ని తెచ్చిపెడుతుందని సీఐటీయూ విమర్శించింది. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ స్కీం వర్కర్ల హక్కుల కోసం లేబర్ కోడ్‌ల రద్దు కోసం ఏప్రిల్ 5వ తేదీన పార్లమెంట్ ముందు లక్షలమంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులతో కలిసి మహాధర్నా నిర్వహిస్తున్నామని, ఈ ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పాయం రాధాకుమారి, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మైపా విజయశీల, సీఐటీయూ మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, ఆశావర్కర్ల యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు పాయం చంద్రకళ, ఐకేపీ వివో ఏ జిల్లా నాయకురాలు నాగేంద్రమ్మ, మండల కార్యదర్శి ఇర్పా అనురాధ, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకురాలు ఆదిలక్ష్మీ, లలిత, పీ.నాగమణి, సావిత్రి, సత్యవతి, స్వరూప, అనసూర్య, త్రివేణి, చిలకమ్మ, ఆశావర్కర్లు, యూనియన్ నాయకులు, వెంకటరమణ, రత్నకుమారి, సుజాత, నాయకులు రవి, పాల్గొన్నారు.

# స్కీం వర్కర్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న పలు స్కీంలకు బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని, స్కీం వర్కర్‌లుగా పనిచేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీ.ఐ.టీ.యూ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వివిధ స్కీంలలో పనిచేస్తున్న వర్కర్‌లతో కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో ములకపాడు నుండి దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన, ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కే.బ్రహ్మాచారి మాట్లాడుతూ.. ప్రభుత్వ స్కీములైన ఐసీడీఎస్, మధ్యాహ్న భోజన పథకం, ఆశా, ఎన్ఆర్‌హెచ్ఎం ఐకేపీ గ్రామీణ ఉపాధి హామీ పథకం తదితర ప్రజా అనుకూల స్కీంలకు ప్రభుత్వాలు బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలని, ప్రభుత్వ స్కీముల పట్ల నిర్లక్ష్యధోరణి విడనాడాలని ఆయన అన్నారు. ప్రజలకు మెరుగైన పౌరసేవలు అందించే ప్రభుత్వ స్కీంలు పటిష్టంగా అమలు చేయాలని, పోషకాహార లోపం, రక్తహీనత తదితర సమస్యలు అధిగమించడానికి మధ్యాహ్న భోజన పథకం ఐసీడీఎస్ తదితర స్కీంలను పటిష్ఠ పరచాలని ఆయన డిమాండ్ చేశారు. స్కీం వర్కర్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కొర్సా చిలకమ్మ, వివిధ స్కీములలో పనిచేస్తున్న గజలక్ష్మి, కృష్ణవేణి, చిన్నక్క, కమలాదేవీ, గొంది చిన్నక్క, కనకమ్మ, నర్సమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# చిరిగిన గన్నిబ్యాగులతో రైతులు అవస్థలు

## -ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొత్తగన్నీ బ్యాగులు అందించాలి





**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చిరిగిన, పాడైపోయిన గన్నీ బ్యాగులు ఉండడం వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, చిగిరిపోయిన గన్నీ బ్యాగులలో వేరుధాన్యాన్ని పట్టుబడి చేసి మిల్లర్లకు పంపుతుంటే మిల్లర్లు అట్టి గన్నీ బ్యాగుల్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని, రైతులు ఎదుర్కొంటున్న ఈ సమస్యలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి కొనుగోలు కేంద్రాల వద్ద కొత్త గన్నీ బ్యాగులను పంపించాలని తెలంగాణ రైతు సంఘం (సీపీయం అనుబంధం) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యలమంచి వంశీకృష్ణ, అన్నవరపు న త్య నా రా య ం ణ ల ు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని సీతారాంపురం, నర్సాపురం గ్రామాలలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్ళారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికి, కొనుగోలు కేంద్రాల వద్ద సరైన సౌకర్యాలు లేక రైతులు ధాన్యం విక్రయించేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. సీతారాంపురంలోని కొనుగోలు కేంద్రాల వద్ద ఉంచిన గన్నీ బ్యాగులు పాతవే అవ్వడంతో ధాన్యం పట్టుబడికి అనేక ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. రైతులు తాము తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆరబోసుకోవడానికి కనీస టార్పాలిన్‌లు కూడా అందుబాటులో ఉంచకపోవడం పట్ల వారు అసహనం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు మందగోడిగా సాగుతున్నాయని, ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాల వద్ద కొత్త గన్నీ బ్యాగులను అందుబాటులోకి తీసుకువచ్చి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు కొడాలి లోకేష్‌బాబు, కారం సీతారాములు, సున్నం రమేష్, కల్లూరి రాజు, సోయం రత్తయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.




# తునికాను బోనస్‌ను చెల్లించాలి




**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న తునికాకు కార్మికుల బోనస్‌లను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, కొత్తపల్లి సర్పంచ్ గుండి వెంకటేష్, మాజీ సర్పంచ్ రేసు వీరాస్వాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీయం అనుబంధం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామంలో ఆ సంఘ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. 2016 నుండి 2022 వరకు తునికాకు కార్మికులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బోనస్‌ను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా స్పందించడం లేదని వారు వాపోయారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ కొర్సా చంద్రయ్య, రేసు రాంబాబు, జానకిరాం, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# యూటిఎఫ్ ఆధ్వర్యంలో జీపు జాత



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** టిఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో పలు డిమాండ్‌లు కోరుతూ శుక్రవారం మండలంలోని పర్ణశాల, నర్సాపురం గ్రామాలలో జీపుజాతరను నిర్వహించారు. ఈ సందర్భంగా సీ.ఐ.టీ.యూ జిల్లా ఉపాధ్యక్షుడు బి.మురళీమోహన్, కోశాధికారి ఎస్.వీలు మాట్లాడుతూ .. జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ) 2020ను రద్దు చేయాలని, 3 నుండి 18 సంవత్సరాల పిల్లలందరికి నాణ్యమైన విద్యను ఉచితంగా అందించాలని, రాజ్యాంగం నిర్దేశించిన లౌకిక శాస్త్రీయ స్వభావం కల విద్యను అందించే ప్రత్యామ్నాయ విద్యను అమలు చేయాలని జీడీపీలో 10 శాతం విద్యకు ఖర్చు చేయాలని, జాతీయ పెన్షన్ పథకం ఎన్‌పీఎస్, సీపీఎస్ రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునఃరుద్ధరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర నాయకుడు ఏవీ, జిల్లా కార్యదర్శులు జీ.స్వర్ణజ్యోతి, థావురియా, విజయ్‌కుమార్, దుమ్ముగూడెం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రూపావినయ్, ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నాగులమ్మతల్లికి శాంతిహోమం



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** మండల పరిధిలోని డబ్ల్యూ.ఎల్.రేగుబల్లిలో సర్పంచ్ పూజారి మోహన్‌రావు (బాలు) ఆధ్వర్యంలో గ్రామదేవత నాగులమ్మతల్లి అమ్మవారికి శుక్రవారం శాంతి హోమం నిర్వహించారు. వేదపండితులు రాఘవశర్మ ఆధ్వర్యంలో శాస్త్రయుక్తంగా శాంతిహోమాన్ని నిర్వహించారు. పలువురు భక్తులు శాంతి హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# నేడు ఎర్రుపాలెం మండలంలో మంత్రి పువ్వాడ పర్యటన

**-పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం,భూమిపూజలు-'పొంగులేటి' వైఖరి నేపథ్యంలో కీలకంగా మంత్రిపర్యటన**

**ఎర్రుపాలెం,జనవరి6(ప్రభాతవార్త**

రాష్ట్రరవాణాశాఖామాత్యులు పువ్వాడ అజయ్‌కుమార్ శనివారం మండలంలో పర్యటించనున్నారు. ఈపర్యటనలో బాగంగా ఆయన మండల కేంద్రం ఎర్రుపాలెంలో నూతనంగా నిర్మించిన కస్తూర్భాగాంధి బాలికల విద్యాలయాన్ని ఆయన ప్రారంభించనున్నారు. అనంతరం మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చేరుకుని కొత్తగా నిర్మించిన 33/11కెవి సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తారు. అనంతరం బనిగండ్లపాడు గ్రామానికి చేరుకుని అక్కడ ఓ ప్రయివేటు కార్యక్రమంలో పాల్గొని ఆతరువాత జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో కొత్తగా నిర్మించిన అదనపుగదులను ప్రారంభిస్తారు. బనిగండ్లపాడులో కొత్తగా నిర్మించనున్న పిహెచ్‌సి భవనానికి భూమిపూజ చేస్తారు. అతరువాత బనిగండ్లపాడు-తక్కెళ్ళపాడు గ్రామాలను కలుపుతూ నిర్మించిన వంతెనకు రహదారి అనుసంధాన పనులకు భూమిపూజ చేస్తారు. అక్కడే ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆయన పాల్గొని మధ్యాహ్నాభోజనం అనంతరం వైరాలో జరిగే కార్యక్రమాలకు బయలుదేరి వెళ్ళనున్నారు. ఈమేరకు ఆయన పర్యటన వివరాలను ఆయన క్యాంపుకార్యాలయం వెల్లడించింది.



**'పొంగులేటి' వైఖరి నేపథ్యంలో కీలకంగా మంత్రి పర్యటన :**

మంత్రి అజయ్‌కుమార్ పర్యటన నేపథ్యంలో మండలంలో తెరాస శ్రేణులు విజయవంతం చేసేందుకు గాను సిద్ధమయ్యారు. కాగా మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇటీవలి ఆత్మీయసమ్మేళనంలో చేసిన సంచలన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన పార్టీ మారనున్నారన్న సంకేతాల క్రమంలో ఆయన అనుచరవర్గంగా కొనసాగుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు ఈకార్యక్రమాల్లో పాల్గొంటారా లేదా అనేది చర్చనీయాంశంగా మారింది. కాగా శనివారం ఎర్రుపాలెం మండలంలో జరుగనున్న మంత్రి పర్యటనలో రాజకీయంగా కీలకంగా మారగా, ఆదిశగా పార్టీస్టాండ్‌మేరకు బహిరంగసభలో కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉందని రాజకీయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. రానున్న ఎన్నికల్లో జిల్లాలో పదిస్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా అధిష్టానం నుండి అందిన ఆదేశాల మేరకు మంత్రి పువ్వాడఅజయ్‌కుమార్ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని పది నియోజకవర్గాలలో బిబీబిజీగా గడపనున్నారని సమాచారం. ఈక్రమంలో ఇప్పటికే పాలేరు నియోజకవర్గంపై ఫోకస్‌పెట్టి మంత్రి నిరంజన్‌రెడ్డి ద్వారా విమర్శల బాణాలను పరోక్షంగా మాజీఎంపి పొంగులేటిపై వదిలిన సంగతి విదితమే. బిఆర్ఎస్‌లో నెలకొంటున్న ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలోనే రానున్న ఎన్నికలకు కేడర్‌లో ఐక్యతను, బలోపేతాన్ని నింపేందుకు నియోజకవర్గంపై మంత్రి ప్రత్యేకదృష్టి సారించేదిశగా అన్నిమండలాలలో అభివృద్ధిపనులకు శ్రీకారం చుడుతూ రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఏదో ఓ ప్రాంతంలో ఆయన పర్యటనను, ప్రజలతో మమేకం అయ్యేవిధంగా ప్రణాళికలు చేపడుతున్నారని సమాచారం.

# గిరిజనాభివృద్ధే కేసిఆర్ లక్ష్యం

**-తెలంగాణ ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్**

**భద్రాచలం ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాల్లోని రైతులు కరెంటు,





నీటి వసతి సరిగా లేక పంటలు పండించుకొని జీవనాధారం పెంపొందించుకోవడం కష్టంగా ఉండడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వారికి 100% సబ్సిడీతో సీఎం గిరి వికాసం ద్వారా కరెంటు బోరు మోటార్లు అందించి గిరిజన రైతుల కుటుంబాలకు జీవనాధారం కల్పించడం చాలా సంతోషిందగ్గ విషయమని తెలంగాణ ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ కార్యాలయం సీఎం గిరి వికాసం ద్వారా 14, రూ.10 వేలతో 100% సబ్సిడీతో మంజూరైన నాలుగు బోర్లు కరెంట్ లైన్ వ్యవసాయం మోటార్లు దుమ్ముగూడెం మండలం మారేడు బాకా గ్రామానికి చెందిన కుంజా రాంబాబు భూమమ్మ అశ్వాపురం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బండలన ఆదిలక్ష్మి, సోడియం పోతయ్య మరియు 11 మంది లబ్ధిదారులకు అందించడం జరిగిందని, ఇంకా గిరిజన రైతులు ఇటువంటి పథకాలను అందిపుచ్చుకొని వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకొని ఉపాధి పెంపొందించుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం నాయకపోడు గిరిజనులు సాంప్రదాయకమైన కళాఖండాలను తయారు చేస్తున్న కేంద్రాన్ని పరిశీలించి వీరికి ప్రభుత్వం తరపున తప్పకుండా నిధులు ఇప్పించి వీరి యొక్క కళాఖండాలను అందరికీ అందే విధంగా



వెసులబాటు కల్పించి వారి జీవనోపాధికి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ జిఎం శంకర్రావు, స్టేట్ మిషన్ మేనేజర్ లక్ష్మీప్రసాద్, ఐటిడిఏ యూనిట్ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


# చిన్న అరుణాచలంలో స్వామి వారి ఉత్తరద్వార దర్శనం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం చిన్నఅరుణాచలంలో శివముక్కోటి సందర్భంగా అరుణాచలేశ్వర స్వామి ఉద్భవించిన రోజును పురస్కరించుకుని శుక్రవారం స్వామివారు దేవాలయంలో ఉత్తరద్వారం ద్వారా అరుణాచలేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. గత మూడు రోజులుగా చిన్న అరుణాచల క్షేత్రంలో బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అర్ధనారీశ్వర అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి



ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు



భక్తులు పాల్గొని నూతనంగా ఏర్పాటు చేసిన ఉత్తరద్వారం గుండా అరుణాచలేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.




## 'వార్త' క్యాలెండర్ ఆవిష్కరణ



**మధిరటౌన్,జనవరి6(ప్రభాతవార్త**

జాతీయ తెలుగుదినపత్రిక 'వార్త' 2023 నూతన సంవత్సర క్యాలండర్‌ను శుక్రవారం మధిర మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొండితోకలతజయాకర్,కమీషనర్ అంబటిరమాదేవి, తహశీల్దార్ రాళ్ళబండిరాంబాబు,నాయబ్‌తహశీల్దార్ కృష్ణసాగరపురాజేష్‌లు ఆవిష్కరించారు.వారివారి కార్యాలయాల్లో ఈకార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఛైర్‌పర్సన్ లతాజయాకర్ మాట్లాడుతూ ప్రారంభంలో ఉమ్మడి తెలుగురాష్ట్రంలో సంచలనాలకు వేధికగా ప్రజాసమస్యలపై కలంతో ప్రభుత్వాలను ప్రశ్నించిన పత్రిక వార్త అన్నారు. రానున్న కాలంలో మరింతగా ప్రజాసమస్యలపై తన పంథాను కొనసాగిస్తూ పునర్వైభవందిశగా అడుగులువేయాలని ఆమె ఆకాంక్షించారు. ఈకార్యక్రమాలలో బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ వై.విఅప్పారావు,జిల్లా నాయకుడు మొండితోకజయాకర్, దినపత్రిక నియోజకవర్గ స్టాఫ్‌రిపోర్టర్ శ్రీరామోజుయోగేష్,టౌన్‌రిపోర్టర్ మందామధుబాబు తదితరులు ఉన్నారు.

## 15వ యూసుఫ్ కప్ పోస్టర్ ఆవిష్కరణ



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో గత 14 సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన తన మిత్రునికి జ్ఞాపకార్థంగా బూర్గంపహాడ్ యూత్ నిర్వహిస్తున్నటువంటి యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను బూర్గంపహాడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15 సంవత్సరాలుగా ఒక మిత్రుని జ్ఞాపకార్థంగా టోర్నీ నిర్వహించడం అభినిదంచదగిన విషయం అని అన్నారు. నిర్వహకులు మాట్లాడుతూ.. 15వ సారి ఈ సంవత్సరం కూడా ఈనెల 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని తెలియజేసారు. ఈ సంవత్సరం విన్నర్ క్యాష్ ప్రైజ్ మనీ రూ.30000గా, రన్నర్స్ క్యాష్ ప్రైజ్ మనీ రూ.15000 నిర్ణయించినట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9550846414 నెంబరుకు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎండి.సోహెల్‌పాషా, గోనెల సర్వేశ్వరరావు, గోనెల నాని, భజన సతీష్, బొల్లు రవి, అబ్దుల్ సలీం, భజన ప్రసాద్, మంద ప్రసాద్, సారధి, సత్తిపండు, బబ్బు తదితరులు పాల్గొన్నారు.

## స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**




దేశవ్యాప్తంగా 72 స్కీముల్లో పనిచేస్తున్న కోటి మంది స్కీం వర్కర్లని పర్మినెంటు చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ బర్ల తిరుపతయ్య డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. స్కీముల రక్షణ, స్కీం వర్కర్ల హక్కులు సాధనకై సిఐటియు భారత కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం తహసీల్దార్‌కి సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. వారి డిమాండ్స్‌ని ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనసూయ, పద్మ, వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, పుష్ప, పుల్లమ్మ, కనితి బాలకుమారి, మండల అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ దుఖానాల్లో అధిక ధరలు

**- బెంబేలెత్తుతున్న మద్యం ప్రియులు**
**- కొరవడిన ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ - అస్థవ్యస్థంగా మద్యం విక్రయాలు**
**- విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు**
**- ఎంఆర్పీల కంటే అదనంగా మద్యం విక్రయాలు,చోద్యం చూస్తున్న అధికారులు**
**- పది రూపాయలు అదనంగా అమ్ముకోమని ఉచిత సలహా ఇస్తున్న ఎక్సైజ్ సీఐ**



ములకలపల్లి జనవరి 6 ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా ఎంఆర్పీధరలకు మద్యం విక్రయాలు కొనసాగుతుంటే, ఇక్కడ అందుకు విరుద్ధంగా బెల్టులను బార్లాగా తెరిసి అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుపుతున్నారు. వాటిని నియంత్రించాల్సిన అధికారులు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అధిక ధరలకు మద్యం విక్రయాలను ప్రోత్సహిస్తున్న ఆబ్కారీ శాఖ అధికారుల తీరుపై పజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. అధికారుల తీరు ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు. మండలంలో నాల్గు లైసెన్స్ షాపులు ఉండగా వాటిని ఆధారంగా చేసుకొని వైన్స్ నిర్వహకులు ఇన్నాళ్ళు మండల వ్యాప్తంగా వందల కొద్ది బెల్టు దుకాణాలు తెరిసి వారి ద్వారా అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుపుతూ ప్రజలను పీల్చిపిప్పిచేస్తున్నారు. కొత్తగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎంఆర్పీ ధరలకు మద్యం విక్రయించాలని కఠిన నిబంధన పెట్టినప్పటికి ఇక్కడి వైన్స్ నిర్వహకులు వారి పద్ధతిని మార్చుకోవట్లేదు. పై పెచ్చు బెల్టు దుకాణదారుల నుంచి ఒక్కో దుకాణానికి పదివేల రుపాయలు చోప్పున డిపాజిట్ కట్టించుకొని ఆప్కారి అధికారులను మేపుతున్నారు.

- లైసెన్స్ షాపుల్లో దొరకని ప్రధాన బ్రాండ్లు

పేరుకు మండలంలో నాలుగు షాపులు ఉన్నా.. వాటిల్లో రెండు మాత్రం మనుగడలో ఉంటాయి. మిగిలిన రెండు మూసిఉండటం ఇక్కడ ఆనవాయితీ. ఎక్సైజ్ అధికారులు తనిఖీకి వచ్చి నప్పుడు మాత్రమే అన్నిషాపులు తెరిచి ఉండటంపై స్తానికుల్లో అనేక అనుమానాలు ఉన్నాయి. మద్యం ప్రియులు ప్రధాన షాపుల్లో మద్యం కోసం వెలితే అక్కడ వారికి కావాల్సిన బ్రాండ్లు దొరకక తిరిగి వారు ఏర్పాటుచేసిన బెల్ట్ షాపులను ఆశ్రయించాల్సివస్తుంది. లైసెన్స్ షాపుల్లో ప్రదాన బ్రాండ్లు వినియోగదారులకు అందుబాటులో లేకుండా చేస్తూ , మద్యం ప్రియులు ఇష్టంగా సేవించే ప్రదాన బ్రాండ్లన్ని బెల్టు దుకాణాలల్లో ఉంచుతూ బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్న మద్యం సిండికేట్లకు కొమ్ము కాస్తున్న అధికారుల తీరుపై ప్రజల్లో అసహనం వ్యక్తం అవుతుంది.

**- వైన్స్ నిర్వహకులకు తోత్తులుగా ఎక్సైజ్ అధికారలు**

ప్రభుత్వ ఆదేశాలను పకడ్బంధిగా అమలు పర్చాల్సిన ఆబ్కారీ అధికారులు వైన్స్ నిర్వ హకులకు తోత్తులుగా మారి గొలుసుకట్టు దుకాణాలను ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అధిక ధరలకు మద్యం విక్రయి స్తున్నట్లు లోకం కోడై కూస్తున్నా ఆ శాఖ అధి కారులకు వినిపించకపోవడం ఆశ్చర్యంగా ఉంది. గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు సాగుతుంటే నియంత్రించాల్సిన ఆబ్కారీ అధికారులు వైన్స్ నిర్వహకులకు అండదండలు అందించడంపై సర్వత్ర నిరసన వ్యక్తం అవుతుంది. బెల్టు దుకాణదారుల నుంచి రూ.10 వేలు వసూళ్ళు చేయడం మూలంగానే బెల్టులపై నోరుమెదపట్లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. విచ్చలవిడి మద్యం విక్రయాలపై పత్రికల్లో వరుస కథనాలు వస్తున్న నేపద్యంలో ఎక్సైజ్ అధికారలు మండలంలోని పలు గ్రామాలలో నామమాత్రపు తనిఖీలు చేసి వెళ్ళడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామాల్లో వీధికి ఒక బెల్టు దుకాణం ఏర్పాటు చేసి, బహిరంగంగానే అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికి ఎక్సైజ్ అధికారులు ఇప్పటివరకు ఏ ఒక్కరిపైన కేసు నమోదు చేయకపోవడం గమనార్హం. అధికారుల తనిఖీ నేపద్యంలో బెల్టు దుకాణాలకు సరుకు ఇచ్చే విషయంలో లైసెన్స్ షాపుల యజమానులు కొన్ని ఆంక్షలు పెట్టినట్లు తెల్సింది. దీంతో బెల్టు దుకాణదారులకు, వైన్స్ నిర్వహకుల మధ్య వివాదం చోటు చేసుకుంది. ఈ విషయంలో సీఐ అన్ని తానై వ్యవహరించి బెల్టు షాపుల యజమానులకు, వైన్స్ నిర్వ హకులకు మధ్య సయోధ్య కుదిర్చినట్లు సమాచారం. పది రూపాయలు కలుపుకొని అమ్ముకోవాలని బెల్టు నిర్వహకులకు ఉచిత సలహా ఇచ్చినట్లు తెలుస్తోంది. అధిక ధరలకు మద్యం విక్రయాలను నియంత్రించాల్సిన ఉన్నత అధికారే పది రూపాయలు అదనంగా విక్రహించుకోమని చేప్పడం విడ్డూరంగా ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

ఎంఆర్పీలకు సరుకు ఇవ్వమంటే ఇవ్వడం లేదు..తాటి రాజమ్మ బెల్టు షాపు నిర్వహకురాలు ములకలపల్లి

మండల కేంద్రంలో రెండు లైసెన్స్ షాపులున్నప్పటికి, వాటిలో మాకు సరుకు ఇవ్వడం లేదు. ములకలపల్లి సెంటర్లో అనధికారికంగా పెట్టిన షాపు ద్వారా క్వాటర్ సీసాకు ఇరవై రూపాయలు అదనంగా తీసుకొని సరుకు ఇస్తున్నారు.అదనంగా ఇరవై రూపాయలు తీసుకుంటున్న విషయం ఎవరికైన చెపితే సరుకు ఇవ్వమని బెదిరిస్తున్నారు.

**- కీసరి వెంకట్రావు, బెల్టుషాపు నిర్వాహకుడు, మొగరాళగుప్ప**

సరుకు కోసం ప్రధాన షాపుకు వెళ్ళాను. నాకు కావాల్సిన సరుకు తీసుకున్నాను. ఎంఆర్పీ కి సరుకు ఇవ్వాల్సిందిపోయి అధనంగా రూ. ఒక్కో బాక్స్ (కేసు)పై రూ.480 తీసుకున్నారు. ఎందుకు ఇలా తీసుకున్నారని నిర్వాహకులను నిలదీస్తే ఎక్కువ మాట్లాడితే సరుకు ఇవ్వమని, నోటికొచ్చినట్లు తిడుతూ చంపుతామని బెదిరిస్తున్నారు.




## ముగ్గురు ఉపాధి సిబ్బంది సస్పెన్షన్ వేటు

ములకలపల్లి, జనవరి 6 ప్రభాతవార్త : ఉపాధిహామి పథకం సామాజిక తనిఖీలో అవినీతి అక్రమాలు జరిగినట్లు ప్రభాతవార్త దిన పత్రికల్లో వరుస కథనాలు రావడంతో ఏపీఓ విజయలక్ష్మి,ఈసీ వీరభద్రస్వామి,టీఏ స్వరూపా రాణి ముగ్గురు కంట్రాక్ట్ను నిలుపుదల చేస్తున్నట్లుగా శుక్రవారం ఉన్నత అధికారుల నుంచి ఉత్తర్వులు వెలువడ్డయి.మండల వ్యాప్తంగా జరిగిన ఉపాధి పనుల్లో పెద్ద మొత్తంలో నిధులు దుర్వినియోగం అయినట్లు ఇటీవల జరిగిన సామాజిక తనిఖీల్లో భహిర్గతం అయింది.సామాజిక తనిఖీ జరుగుతున్న తీరుపై మండలంలోని ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు,ఆదివాసీ సంఘలు అభ్యంతరాలు తెలిపిన, అర్థ రాత్రి కూడా సామాజిక తనిఖీ నిర్వహించడంతో ఉన్నతాధికారులు హస్తం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి.ఉపాధిహమిలో జరిగిన పనులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి ఉంటే పెద్దమొత్తంలో అవినీతి బయట పడేదన్న వదనలు ఉన్నాయి.ఎట్టకేలకు ఈ ముగ్గరి కాంట్రాక్టును నిలిపి ఉన్నత అధికారుల తప్పిదాలను కప్పిపుచ్చుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.అసలు పాత్రదారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ముంపు ప్రాంతం నరుంచి వచ్చిన టీచర్లకు వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**- ఈటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాదావత్ రాంకుమార్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 6 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్లో విలీనమైన ఏడు మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు రెండు రాష్ట్రాల నుంచి జీతాలు జమ చేయడం జరిగిందని, ఆ జీతాలను ఉపాధ్యాయులు వెనక్కి ఇవ్వడానికి సిద్ధమవగా రెండు రాష్ట్రాల ట్రెజరీ అధికారులు సుముకత చూపలేదని, వెంటనే ఉపాధ్యాయుల వేతనాలు విడుదల చేయాలని టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాదావత్ రాంకుమార్ అన్నారు. శుక్రవారం జరిగిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2022 డిసెంబర్ 28న డీఈవో సోమశేఖరశర్మ ముంపు మండలాల నుంచి ఉపాధ్యాయులు జీతంను నిలుపుదల చేయాల్సిందిగా సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని, మేజర్పాడు మండలంలో ఒక నెల జీతాన్ని ఖాతాలో జమ చేయగా వెంకటాపురం మండలంలో అత్యధికంగా మూడు నెలల జీతంను ఖాతాలు జమచేయడం జరిగిందని, కానీ డీఈవో ఇచ్చిన సర్క్యులర్లో 8 నెలలు, 12 నెలలు జీతభత్యాలు చెల్లించినట్లుగా ఇచ్చారని, వెంటనే వారికి జీతాలు చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈ నెల జీతాలను వారి ఖాతాల్లో జమ చేసి మిగిలిన రికవరీ డబ్బులను నెలవారి పద్దతిలో 20 నెలల్లోగా చెల్లించే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ బిచ్చ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలోత్ హీరాలాల్, జిల్లా కార్యదర్శి సపావత్ భద్రు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొత్త రైల్వే స్టేషన్కు కోయగూడెం పేరు పెట్టాలి

సుజాతనగర్, జనవరి 6 - ప్రభాతవార్త:



కొత్తగా కోయగూడెం గ్రామంలో నిర్మించిన రైల్వే స్టేషన్కు కోయగూడెం పేరును పెట్టకుండా సర్వారం పేరును పెట్టిన స్టేషన్ను మాజీ ఎంపీ మిడియం బాబురావు, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్జా సురేష్, జిల్లా నాయకులు మూతి రామకృష్ణ, పెద్దలు పాల్గొన్నారు. బూర్గంపాడు మాజీ ఎమ్మెల్యే కంగాల బుచ్చయ్య సొంత గ్రామం ప్రస్తుతం ఉన్న కోయగూడెం అని, ఈ గ్రామంలో నివసిస్తున్న ఆదివాసీలు సత్తుపల్లి టూ కొత్తగూడెం రైల్వేలైన్ నిర్మాణం కోసం ఇక్కడి ఆదివాసీలు తమ సొంత భూములను కోల్పోయారని అన్నారు. రైల్వే లైన్ నిర్మాణం మొత్తం కోయగూడెం గ్రామం పేరు మీద జరగాయని, రైల్వే స్టేషన్ నిర్మాణం పూర్తి అయిన తర్వాత స్టేషన్ పేరు రాజకీయ నాయకుల పైరవీలతో సర్వారం అని పెట్టించారన్నారు. వెంటనే పేరు మార్పించాలని కోరారు.

## ఓవరాల్ ఛాంపియన్షిప్గా పాలిటెక్నిక్ కళాశాల

**- ముగిసిన పాలిటెక్నిక్ క్రీడా పోటీలు**

చుంచుపల్లి, జనవరి 6 - ప్రభాతవార్త: మండలంలోని కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న జిల్లాస్థాయి అంతర స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ శుక్రవారంతో ముగిశాయి. రెండు రోజుల పాటు జరిగిన పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్స్గా బాలికలు, బాలుర జట్లులో కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల క్రీడాకారులు నిలిచారు. అదే విధంగా సాయి స్ఫూర్తి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సత్తుపల్లి, మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్, కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్, మథర్ థెరిస్సా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సత్తుపల్లి, అనుబోస్ పాల్వంచ, కేఎల్ఆర్ పాల్వంచ, డేర్ కాలేజ్ ఆఫ్ ఇనిస్టిట్యూట్ ఖమ్మం క్రీడాకారులు మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. విజేతలుగా నిలిచిన వారికి ప్రిన్సిపాల్ నాగముని నాయక్ బహుమతులు అందించారు.



## మృతుడి కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

చంద్రుగొండ, జనవరి 6 - ప్రభాతవార్త: డీసీసీబీ చంద్రుగొండ బ్రాంచ్లో ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన ఇన్సూరెన్స్ స్కీం కింద రేపల్లెవాడ నివాసం దేశబోయిన రామయ్య ప్రీమియం కట్టుకున్నారు. ఇటీవల ఆయన మృతి చెందడంతో అతని భార్య మంగమ్మకు రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కునరు అందించారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చెవుల చందర్రావు, బ్యాంకు మేనేజర్ రాగమయి, సీఈవో లంకా నరసింహారావు, బ్యాంకు సిబ్బంది సునీల్ పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

## - దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత- మాతృమూర్తి చిలుముల మంగమ్మ జ్ఞాపకార్థం కుమారుల వితరణ

<u>*కామేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:*</u>
ప్రతి ఒక్కరు తమ తల్లిదండ్రులను గౌరవించాలని సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ పాలు పంచుకోవాలని తాసిల్దార్ కోట రవికుమార్, ఎంపిడివో పివిఎస్ఎన్ గుప్తా, ఎంపివో జివిఎస్, ఎవో బి. తారాదేవి, డాక్టర్లు నెల్లూరి



చందన, జి. శిరీష, సర్పంచ్ అజ్మీరా రామదాసు నాయక్ పిలుపు నిచ్చారు. కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం సీనియర్ జర్నలిస్టు చిలుముల శ్రీనివాసరావు, సర్వయ్య, ప్రముఖ సామాజిక వేత్త చిలుముల రమేష్ లు వారి మాతృమూర్తి చిలుముల మంగమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని రోగులకు, గర్భిణీలకు పండ్లను పంపిణీ చేశారు. దివ్యాంగుడు ఆకులరాములుకు తల్లిదండ్రులు చిలుముల భిక్షం, మంగమ్మల



జ్ఞాపకార్థం ట్రై సైకిల్‌ను అందజేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల చేతుల మీదుగా ట్రై సైకిల్‌ను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు కనిపించే ప్రత్యక్ష దైవాలు అన్నారు. మానవ సేవే మాధవ సేవా అన్నారు. సేవా కార్యక్రమాలతోనే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. వారిని ఇతరులు ఆదర్శంగా తీసుకుని మరికొన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. సమాజా అభివృద్ధిలో పాలు పంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కెపురం సర్పంచ్ జర్పల రామారావు, పంచాయతీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్, గ్రామపెద్దలు అంతోటి అచ్చయ్య, పోలూరి రామచంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య, దీవెల రంగయ్య, భూక్యా శ్రీనునాయక్, రామళ్ల రా మ్మూర్తి, జర్పల రమేష్, హెచ్ఇవో బి .ద రాప్‌సింగ్, పార్మాశిస్టు కొత్తపల్లి కృష్ణారావు, ఎల్‌టి కల్లూరి ఉమామహేశ్వరావు, ఆయుర్వేద విభాగానికి చెందిన శంకర్, హెల్త్ అసిస్టెంట్ గోవిందా తిరుమలయ్య, ఎఎన్ఎం ఎస్. రమాదేవి,



కార్యకర్తలు, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, మిషన్‌భగీరథ సిబ్బంది కనికరపు వినయ్, సంపత్, పేరసాని సందీప్, చల్లా లక్ష్మణ్, తమ్మిశెట్టి సంపత్‌కుమార్, ఎర్రబోయిన కృష్ణయ్య, సామాజిక సేవా కార్యకర్తలు చాగర్ల అంజలి, పాటిబండ్ల ప్రసాద్, ఆలోత్ శివ, భూక్యా దేవి, నూకల కుమారి, ఉమ్మగాని ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## హత్యకేసులో సాక్షులకు ధైర్యం నింపిన ఎస్పీ

<u>*కొత్తగూడెం క్రైం, జనవరి 6 - ప్రభాతవార్త:*</u>
హత్యకేసులో సాక్షులకు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ధైర్యం చెప్పారు. 2015వ సంవత్సరం డిసెంబర్ నెలలో పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్యకేసులో సాక్షులకు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ధైర్యం నింపారు. నిందితులకు శిక్షపడే విధంగా బాధిత కుటుంబాలకు న్యాయం చేకూరేలా కోర్టులో విచారణలో ఉన్న కేసులో సాక్షులు తమవంతు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. నేరస్తులకు శిక్షపడే విధంగా కృషి చేయడంలో సాక్షుల పాత్ర కీలకమని అన్నారు.

**ఉచిత తరగతుల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం జిల్లాలో తుది పరీక్ష కోసం అర్హత సాధించిన అభ్యర్థులకు ఉచితంగా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు.

## జడ్పిటిసి, బిఆర్ఎస్ నాయకురాలు కందుల సంధ్యారాణి కేసు నమోదు, అరెస్ట్

<u>*గోదావరిఖని/పాలకుర్తి, ప్రభాతవార్త.*</u>



పెద్దపల్లి జిల్లా పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యా రాణిపై బసంతనగర్ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఆమె డిసెంబర్ 9వ తేదీన ఈసాలతక్కల్లపల్లికి చెందిన నస్పూర్ శంకర్ అనే టిప్పర్ డ్రైవర్ నీటి కాలువలో పడి మృతి చెందగా, మృతుని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని నిరసన వ్యక్తం చేసినందుకు పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. మృతుడు శంకర్‌కు పది లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ జడ్పిటిసి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఈసాలతక్కళ్లపల్లికి చెందిన గ్రామస్థులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. దాదాపు 14 గంటల పాటు ఆర్టీసీ బస్సును నిలిపివేసినందుకు ఆపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కాగా శుక్రవారం నాడు ఆమెను అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకొని స్టేషన్ బెయిల్ మంజూరు చేశారు. ఆమెపై 341, 143, 186, రెడ్ విత్ 149 ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బసంతనగర్ ఎస్ఐ ఎన్. శ్రీనివాస్ తెలిపారు. ధర్నా, రాస్తారోకో చట్ట వ్యతిరేకంగా చేసినందుకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## టియుడబ్ల్యూజె-ఐజెయు పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

<u>*గోదావరిఖని, ప్రభాతవార్త.*</u>
తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ –ఐజెయు రాష్ట్ర మహాసభలు, ఐజెయు 10వ ప్లీనరీ సమావేశాల సంద ర్భంగా యూనియన్ పోస్టర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాజీలేని పోరాటాలు చేసి రాష్ట్ర సాధనకు పాటు పడి వారు తమ వంతు బాధ్యతల నిర్వహించారని అన్నారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ముందుకు పోతున్న టియుడబ్యూజె ఐజెయు సమావేశాలు విజయవంతం కావాలని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బిజిగిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎ. రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తన్నీరు రాజేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయిని మధునయ్య, తగరం శంకర్, ఎర్రోజు వేణుగోపాల్, యూనియన్ నాయకులు ప్రకాష్, ముచ్చకుర్తి కుమార్, విలాసాగరపు శ్రీనివాస్, పూసాల మోహన్, సిరిమల్ల మధు, గంట రవీందర్, అరుణ్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



## జనం కోసం మనం ఆర్థికసహాయం



<u>*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 6:*</u>
మణుగూరు మండల కేంద్రంలోని అశోక్‌నగర్‌కు చెందిన శనిగవరపు స్వరూప, ఆమె కూతురు వైద్యఖర్చుల నిమిత్తం జనం కోసం మనం స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.10వేలు ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందసంస్థ ఫౌండర్ గూడూరు కృష్ణారెడ్డి, సభ్యులు పూనాటి ప్రసాద్, కృష్ణంరాజు, నాగేంద్ర పాల్గొన్నారు.

## డీఎస్పీని కలిసిన మున్నూరుకాపు సంఘం నాయకులు



<u>*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 6:*</u>
మణుగూరు సబ్‌డివిజనల్ పోలీస్‌అధికారి ఎస్వీ. రాఘవేంద్రరావును శుక్రవారం మండల మున్నూరుకాపు సంఘం, ఐక్యకాపు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం, సంఘం క్యాలెండర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వన్నం కృష్ణమోహన్, ప్రధాన కార్యదర్శి గాండ్ల సురేష్, ఐక్యకాపు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్కూరి సత్యనారాయణ, జక్కం రంజిత్‌కుమార్, ఓట్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## 10న ఆత్మీయసమ్మేళనాన్ని జయప్రదం చేయాలి



<u>*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 6:*</u>
ఈ నెల 10వ తేదీన మణుగూరు మండలంలో ఆత్మీయసమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరవుతారని పినపాక మాజీఎమ్మెల్యే పాయం, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్యలు తెలిపారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పాయం నివాసం వద్ద నియోజకవర్గంలోని ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 10న జరిగే ఆత్మీయసమ్మేళనం కార్యక్రమానికి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మణుగూరు వైస్‌ఎంపీపీ కేవీ. రావు, సుబ్బారెడ్డి, కీసర శ్రీనివాసరెడ్డి, రమేష్, ఆయా మండలాల నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల శ్రేయస్సే టీబీజీకేఎస్ ధ్యేయం



**మణుగూరు:** సింగరేణి కార్మికుల శ్రేయస్సే టీబీజీకేఎస్ ధ్యేయమని ఆ యూనియన్ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన శుక్రవారం కొండాపురం భూగర్భగని సందర్శించి అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడారు. తొలుత కార్మికులు ప్లేడేల సంఖ్యను పెంచాలని, ఎలక్ట్రీషియన్, మెకానికల్ ఫోర్‌మెన్‌ల కొరత ఉందని, టేండాలు తదితర యాక్టింగన పనులకు వెళుతున్నప్పుడు యాక్టింగ్ ఇవ్వడంలేదని, గోదావరి నీటిని తాగునీటిగా ఇవ్వాలనే తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్నిసమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషిచేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రవూఫ్, డి. వీరభద్రయ్య, నాగెల్లి వెంకటేశ్వర్లు, గంగయ్య, తేజేష్, ప్రసాద్, రంగయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రమేష్, ప్రశాంత్, నవీన్, కిషన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మేధా సర్వో డ్రైవ్స్ కంపెనీకి ఎస్‌బీఐటీ విద్యార్థుల ఎంపిక

ఖమ్మం విద్యావిభాగం, జనవరి 6, ప్రభాతవార్త

ప్రముఖ బహుళ జాతి కంపెనీ మేధా సర్వో డ్రైవ్స్, కంపెనీ నియామకాల కోసం 10 మంది ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు షార్ట్‌లిస్ట్ అయినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. దక్షిణ భారతదేశం పరిధిలో సంస్థ నిర్వహించిన పరీక్షకు మొత్తం 800 మంది హాజరు కాగా ఇందులో 63 మంది షార్ట్‌లిస్ట్ అయ్యారని, వారిలో 10 మంది ఎస్‌బీఐటీ విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. తమ కళాశాలలోని విద్యార్థులు బహుళజాతి కంపెనీల ప్లేస్‌మెంట్‌లే లక్ష్యంగా విద్యాబోధన సాగిస్తున్నట్లు తెలిపరు. షార్ట్‌లిస్ట్ అయిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి ధాత్రి, ప్రిన్సిపాల్ డాక్టర్ జి రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంధం శ్రీనివాసరావు, అకడమిక్ డైరెక్టర్లు డాక్టర్ ఎ వివి శివ ప్రసాద్, డాక్టర సుభాష్ చందర్, ఇ వంశీ, జి



ప్రవీణ్ కుమార్, టిపిఒలు ఎన్ సవిత, ఎ మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రియదర్శినిలో సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహన

ఖమ్మం విద్యావిభాగం, జనవరి 6, ప్రభాతవార్త



ప్రయదర్శిని మహిళల యంత్ర కళాశాలలో ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ హైదరాబాద్ వారిచే కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ సంస్థ డైరెక్టర్లు రంజిత్, శ్రీరమాద్ అనీష్, సుధాకర్ కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, లైఫ్ అండ్ గ్లోబల్ స్కిల్స్, పాజిటివ్ థింకింగ్, గోల్ సెట్టింగ్, సెల్ఫ్ డెవలప్‌మెంట్, ఎమోషనల్ బ్యాలెన్స్‌పై అభ్యాసము ఆటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు మాట్లాడుతూ.. విద్యార్థులలో లక్ష్యాలను సాధించడం కోసం కావాల్సిన స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిగోపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఇటువంటి అవగాహన కార్యక్రమాలను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.




# త్రివేణిలో రంగవల్లుల పోటీలు

ఖమ్మం విద్యావిభాగం, జనవరి 6, ప్రభాతవార్త





త్రివేణి పాఠశాలలో ప్రైమరీ విద్యార్థుల తల్లిదండ్రులకు రంగవల్లుల పోటీలు న్విహించినట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ వీరేంద్ర చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తూ విద్యార్థుల మానసిక ఉల్లాసం కొరకు, విద్యా ప్రణాళికలో భాగంగా సంక్రాంతి పర్వదినం సందర్భంగా తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు, పతంగి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. చిన్నారులు గాలిపటాలు ఎగరేస్తూ సందడి చేశారు. అనంతరం కార్పొరేటర్ సరిపుడి రమాదేవి విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ వై వెంకటేశ్వరరావు, సీఆర్ఓ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, ముస్తఫా, అశోక్, చార్లెస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ డిప్లొమో ఇంజనీర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

కామేపల్లి, ప్రభాతవార్త:

పంచాయతీ రాజ్ డిప్లొమో ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన పొన్నం శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.శుక్రవారం జడ్‌పిలో నిర్వహించిన ఇంజనీర్స్ అసోసియేషన్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.అదే విధంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా రఘుకుమార్,అసోసియేట్ అధ్యక్షులుగా కే.శ్రీనివాసులు,ఉపాధ్యక్షులుగా డి.వీరయ్య,జాయింట్ సెక్రటరీగా ఉప్పలయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రామారావు,ఫైనాన్స్ సెక్రటరీగా అప్పారావు ఎన్నికయ్యారు.ఆడిటర్‌గా ఎల్లయ్య,పబ్లిసిటి సెక్రటరీగా శ్రీలక్ష్మీ,టెక్నికల్ సెక్రటరీగాప్రసాద్,కార్యవర్గ సభ్యులుగా ఎండి ఖాదర్‌పాషా,రామిరెడ్డిలను ఎన్నుకోవడం జరిగింది.అనంతరం నిర్వహించిన నూతన





కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిధిగా డిపిఆర్‌ఈ కెవికె శ్రీనివాసరావు,డిఇఇ కోటేశ్వరావుపాల్గొని ప్రసంగించారు.కమిటి ఉద్యోగుల హక్కుల కోసం పోరాడాలని కోరారు.సభ్యులకు తాము ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు.ఈ సమావేశంలో హౌజింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బొగ్గుల వెంకటరామిరెడ్డి, పిఆర్‌ఇంజనీర్లు, ఉద్యోగులు పాల్గొని ప్రసంగించారు.కాగా జిల్లా అధ్యక్షులుగా పొన్నం శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల డిప్లొమో ఇంజనీర్స్, కామేపల్లి మండల ప్రజాప్రతినిధులు,అధికారులు,ఉద్యోగులు,రాజకీయ పక్షాల శ్రేణులు,ముచ్చర్ల జాస్తిపల్లి గ్రామస్తులు,మిషన్‌భగీరథ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.సంఘ అభివృద్ధికి,సభ్యుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండాకృషి చేస్తానని నూతనంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీనివాసరావు స్పష్టం చేశారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

# మృతుడి కుటుంబానికి ట్రాన్స్‌జెండర్‌లు ఆర్థిక సాయం

ఖమ్మం, జనవరి 6, ప్రభాతవార్త



తామూ మనుషులమే.. తమ లోనూ మానవత్వం ఉంది, ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు తాము సైతం అని, సేవా కార్యక్రమాల్లో ముందు ఉండే ఖమ్మం ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ సంఘం మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ నెల 1న నగరంలోని శ్రీనివాసగర్‌కు చెందిన ప్రవీణ్ కుమార్ రైతు క్రింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. చేతికి వచ్చిన కొడుకు చనిపోవడంతో ఆ పేద కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని తెలుసుకున్న ట్రాన్స్ జెండర్‌లు వారి నాయకులు దోమల మేరి, సోని నేతృత్వంలో ప్రవీణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి వారికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.

# కామేపల్లిలో అయ్యప్ప సత్రం నిర్మాణానికి స్థల సేకరణకు చర్యలు





కామేపల్లి, ప్రభాతవార్త:

కామేపల్లి అయ్యప్ప భక్తమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన 41 రోజుల నిత్యాన్నదానం కొరకు నగర సంకీర్తన చేయగా స్వాములకు గ్రామ ప్రజలు స్వామి వారికి కానుక రూపంలో హుండీలో వేసిన డబ్బులకు భక్తమండలి శుక్రవారం వేలంపాట నిర్వహించారు.అట్టి పాటను ఖమ్మం వాస్తవ్యులు తాతా నరేష్ రూ.10వేల 18లకు పాడారు.పాట పాడిన తాతా నరేష్‌ని వారి కుటుంబ సభ్యులను అయ్యప్ప స్వామి ఎల్లవేళలా చల్లగా చూడాలని పూజలు చేశారు.ఈ వేలం పాట కార్యక్రమంలో కామేపల్లి అయ్యప్ప భక్తమండలి పీఠం వారు కన్నమాల వెంకటేశ్వర్లు, భాగం రామారావు, కన్నమాల రాంబాబు, కామ వెంకటేశ్వర్లు, తంగిళ్ళపల్లి తిరుపతయ్య, దుపంటి ఉపేందర్, గుగ్గిళ్ళ రవి, గొట్టం మురళి, కాసిబోయిన నవీన్, రాజేష్, హీరాలాల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.కాగా ఖర్చులు పోను రూ.62వేలు మిగలడంతో అయ్యప్ప సత్రం నిర్మాణం కు అవసరమయ్యే స్థలంను కొనుగోలు చేయడం జరుగుతుందని భక్తమండలి వెల్లడించింది .సంపూర్ణ సహకారం అందించిన గ్రామస్తులకు, భక్తులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# పినపాక మాదిగ ఐక్యవేదిక నూతన కార్యవర్గం



**మణుగూరు, ప్రభాతవార్త, :**
పినపాక నియోజకవర్గ మాదిగల ఐక్యవేదిక అధ్యక్షులుగా రావులపల్లి రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శిగా గద్దల నాగేశ్వరరావులను ఎన్నుకున్నట్లు శుక్రవారం తెలిపారు. ఈ నెల 4న మణుగూరు స్నేహాగార్డెన్స్‌లో మాదిగల ఐక్యవేదిక సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రావులపల్లి రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శిగా గద్దల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఇసంపల్లి కృష్ణ, గంగారపు రమేష్, పంది గంగాధర్, కార్యదర్శిగా పొడుతూరి ప్రసాద్, సహాయకార్యదర్శులుగా పొడుతూరి విక్రమ్, సంత్రపల్లి సాంబశివరావు, సోంపల్లి తిరుపతి, గౌరవసలహాదారులుగా కొత్తపల్లి సతీష్, సుంకరపల్లి నాగరాజు, కాజీపేట కృష్ణ, కనకయ్య, లింగంపల్లి రమేష్, కుర్రి రాజేశ్వరరావు, బోయిళ్ల రమణయ్య, కోశాధికారులుగా నల్లగట్ల రఘు, మిద్దెపాక యాదగిరి, ఉద్యోగవిభాగం కమిటీ సభ్యులుగా కేసుపాక నర్సింహారావు, మందా కోటేశ్వరరావు, ఆవులూరి రమేష్, ఎఫ్‌సీ కమిటీ సభ్యులుగా నైనారపు నాగేశ్వరరావు, బోయిళ్ల వెంకటేశ్వర్లు, ఇస్రం శ్రీనివాసరావు, ఈదునూరి రాజేష్, శనిగారపు కుమారస్వామి, మీడియావిభాగం కొండారి వెంకటేశ్వర్లు, యువజనవిభాగం గొల్లపల్లి నరేష్, బోయిళ్ల రాజు, ప్రచారకమిటీ సిద్దెల తిరుమలరావులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. అన్నిరాజకీయపార్టీల్లో, అన్నికులసంఘాల్లో పనిచేస్తున్న మాదిగజాతిని ఐక్యంచేసి ఏకతాటిపైకి తీసుకువచ్చి మాదిగ ఐక్యవేధిక కార్యక్రమం నిర్వహించామని, త్వరలోనే ఐక్యవేధిక ఆధ్వర్యంలో మణుగూరులో 3000మందితో ఆత్మీయసమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మాదిగలకు ఎక్కడ అన్యాయం జరిగినా ఐక్యవేధిక అండగా ఉంటుందన్నారు. ఐక్యవేధిక సమావేశానికి ఏడు మండలాల నుంచి 300మంది హాజరైనట్లు వారు తెలిపారు.

# నేటి నుంచి కేసీఆర్ కప్ క్రీడాపోటీలు ప్రారంభం



**మణుగూరు, ప్రభాతవార్త,**
ఈ నెల 7 నుంచి రేగావిష్ణు మెమోరియల్ చారిటబుల్‌ట్రస్ట్ సౌజన్యంతో బీఆర్‌ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో మణుగూరులో కేసీఆర్‌కప్ పేరుతో పినపాక నియోజకవర్గస్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నారు. ఇందుకు అవసరమైన అన్నిఏర్పాట్లను ట్రస్ట్ నిర్వాహకులతో పాటు బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు పూర్తిచేసినట్లు ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో భాగంగా వాలీ బాల్, షటిల్, చెస్, క్యారమ్, టగ్గాఫ్‌వార్, 5కే, 3కే, 2కే రన్, మహిళలకు టెన్నీకాయిట్, మ్యూజికల్‌చైర్, లెమన్‌స్పూన్ వంటి క్రీడలు నిర్వహించనున్నారు. ఈ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ప్రభుత్వవిప్ రేగా మాట్లాడుతూ.. కేసీఆర్ కప్‌లో పాల్గొన్న ప్రతి వాలీబాల్ టీమ్‌కు వాలీబాల్‌కిట్ ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు భోజనసౌకర్యం కల్పించనున్నట్లు, వాలీబాలన నాకౌట్ కమ్ లీగ్ పద్ధతిలో ఆడించడం జరుగుతుందన్నారు. మొదటి నాలుగుస్థానాల్లో నిలిచిన జట్లకు షీల్డ్‌తో పాటు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి రూ.50వేలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి మండలం నుంచి క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొనేలా యువజన నాయకులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కృషిచేయాలని, ప్రతిఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ క్రీడా సత్తా చాటాలని ఆయన తెలిపారు.

## రాంబాబును తీర్మానం మేరకే తొలగించాం



**కరకగూడెం,ప్రభాతవార్త:**
సమత్ భట్టుపల్లి గ్రామ పంచాయతీ కి చెందిన మల్టీపర్పస్ వర్కర్ రాంబాబును గ్రామ పంచాయతీ తీర్మానం మేరకే తొలగించడం జరిగిందని సర్పంచ్ శ్రీవాణి తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశం లో మట్లాడారు రాంబాబును తొలగించి సంవత్సరం అవుతుందని ఈ విషయంపై అధికారులకు కూడా సమాచారం ఇచ్చామని కొందరు అసలు విషయం తెలుసు కోకుండా ఆయనతో కలిసి రాంబాబును పనిలోకి తీసుకోవాలని ఎంపిడివొ కార్యాలయంలో వినతి పత్రం అందజేసి పత్రికలకు ప్రెస్‌నోట్ విడుదల చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేసే వారే పంచాయతీలో మల్టీ వర్కర్స్ కావాలని వాస్తవానికి రాంబాబు సంవత్సరం నుండి పంచాయతీ పనులకు హాజరు కావడం లేదని, శానిటేషన్. డ్రైనేజీ క్లీనింగ్, ఇంటి పన్నులు. డంపింగ్ యార్డ్ పనులను సక్రమంగా నిర్వహించ నందునే పంచాయతీలో తీర్మానం మేరకే అతనిని తొలగించడం జరిగిందని ఆమె తెలిపారు.

## పీకేఓసీ సిల్ట్ కాంట్రాక్టు కార్మికులకు పీఎఫ్ అమలుచేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 6:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ సిల్ట్ కాంట్రాక్టు కార్మికుల ప్రతిపాధిత టెండర్లలో సీఎంపీఎఫ్ అమలుచేయాలని, ఉచితవైద్యానికి సింగరేణి మెడికల్ అటెండెన్స్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా ఇన్‌చార్జి ఎస్వోటూ జీఎం ఎండీ. రజాక్‌పాషాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ. నాసర్‌పాష, మంగీలాల్, సీహెచ్. శంకర్, ముత్తయ్య, ముంతాజ్, సమ్మక్క, వెంకటరమణ, రమణ, రాణి పాల్గొన్నారు.

## ఈద్గాకు స్థలం కేటాయించండి.. స్మశాన వాటిక భూమిని సర్వే చేయండి



**కరకగూడెం,ప్రభాతవార్త:**
కరకగూడెం మండల ముస్లిం మైనార్టి నాయకులు, రెండ మస్జిద్లకు చెందిన సదర్లు శుక్రవారం మండల కో ఆప్షన్ సభ్యులు ఫేక్ సోందుపాషా ఆద్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 239 సర్వే నెంబర్‌లోగల ఖబరస్తాన్ (స్మశానవాటిక ) చెందిన భూమి ఆక్రమణకు గురైందని రెవిన్యూ అధికారులు సదరు భూమిని వెంటనే సర్వే నిర్వహించాలని, మండలంలోని ముస్లింలు పండుగల సమాయాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించేందుకు ఈద్గాకు స్థలం కేటాయించాలని డిప్యూటీ తాహసీల్దార్ సంధ్యారాణికి వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇక్బాల్‌హుస్సేన్. సజ్జాద్ హుస్సేన్, ఫిరోజ్, యాఖుబ్, అజ్జు. గైయాస్, గౌస్ పాషా, ఖలీల్, ఇజహార్ పాల్గొన్నారు..

## ఐసీడీఎస్, ఎండీఎంఎస్ ప్రైవేటీకరణ ఆపాలి

**మణుగూరు,:** కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు స్కీం వర్కర్ల హక్కులను పరిరక్షించాలని, ఐసీడీఎస్, ఎండీఎంఎస్ ప్రైవేటీకరణను ఆపాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే. రమేష్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 2020, డిజిటల్ హెల్త్‌మిషన్‌ను ఉపసంహరించుకోవాలన్నారు. స్కీంవర్కర్లందరికీ కనీసవేతనం రూ.26వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మణుగూరు తహశీల్దార్ కె. నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పతల నర్సింహారావు, శ్యామల, హేమలత, వెంకటరమణ, అరుణ, శైలజ, చంద్రకళ పాల్గొన్నారు.




## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎంపీపీ



**అశ్వాపురం,జనవరి 06,ప్రభాతవార్త.**
చింతిర్యాల పంచాయతీలోని కట్టంవారిగూడెం యూత్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు క్రీడామైదానంలో అల్లూరి సీతారామరాజు మ ండల స్థాయి క్రికెట్ టోర్నమెంటును శుక్రవారం ఎంపీపీ ముత్తినేని సుజాత ప్రారంభించారు. ఈ కార ్యక్రమంలో చింతిర్యాల సర్పంచ్ కల్లూరి లక్ష్మీనారాయణ, చింతిర్యాలకాలనీ సర్పంచ్ పాయం భద్రయ్య, గొల్లగూడెం ఎంపీటీసీ ఏనిక రవి, టీఆర్‌ఎస్ పార్టీ ఎస్సీసెల్ నియోజకవర్గ అధ్యక్షులు వెన్న అశోక్‌కుమార్, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అగ్నిబాధిత కుటుంబానికి నాయిబ్రాహ్మణ సేవాసంఘం ఆర్థికసాయం



**అశ్వాపురం,జనవరి 06,ప్రభాతవార్త.**
మండలపరిధిలోని మల్లెలమడుగు గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన నాయిబ్రాహ్మణ కుటుంబానికి చెందిన గుంజాల కృష్ణ కుటుంబసభ్యులను శుక్రవారం నాయిబ్రాహ్మణ సేవాసంఘం మండల కమిటిసభ్యులు పరామర్శించి 14వేల రూపాయల నగదు అందజేశారు. నాయిబ్రాహ్మణ సేవాసంఘం భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ, సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి కుదురుబాక నిర్మల బాధిత కుటుంబానికి దుస్తులు, వంటసామాగ్రి, వస్తువులు అందజేశారు. ఈ కార ్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరసవల్లి వెంకటేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, జిల్లా ప్రత్యేక కమిటిసభ్యులు దడిగల కొండయ్య, జిల్లా కార్యవర్గసభ్యులు అశ్వాపురం అధ్యక్షులు లింగంపల్లి నాగేశ్వరరావు, మండలకమిటి అధ్యక్ష ప్రధానకార్యదర్శులు మాడుగుల సమ్మయ్య, యాసాని వెంకటరమణ, పట్టణ కమిటి ఉపాధ్యక్షుడు నడికోట వెంకటేశ్వర్లు, నాయకులు అద్దంకి చిన పాపారావు, పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న దోసపాటి



**అశ్వాపురం,జనవరి 06,ప్రభాతవార్త.**
మండలపరిధిలోని ఎలకలగూడెంలో శుక్రవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కలేటి నాగేశ్వరరావు పూరిల్లు దగ్ధమైంది. ప్రమాద సమయ ంలో ఇంట్లో 50వేల రూపాయల నగదు, 10కి ్వింటాళ్ళ పత్తి, పిల్లల సర్టిఫికెట్లు, వస్తువులు కాలి బూడిదయ్యాయి. విషయం తెలుసుకున్న దోసపాటి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శ్రీ శివ కామేశ్వరి ట్రేడర్స్ గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి బియ ్యం, నిత్యావసరాలు, వంట సామాగ్రి అందజేశారు. ప్రముఖ న్యాయవాది గురుకృష్ణ 25కిలోల బియ్యం, 1500రూపాయలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలకలగూడెం సర్పంచ్ కలేటి నర్సింహారావు, అశ్వాపురం మాజీ ఎంపీటీసీ ఇస్లావత్ నాగ, జగదాంబ స్వీట్స్ యజమాని బావ్‌సింగ్ రాథోడ్, శ్రీ శివ కామేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని ప్రజాపంథా ధర్నా





**ఇల్లెందు, ప్రభాతవార్త :**

నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరీ చేయాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లెందులో ప్రదర్శన నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు బుర్ర వెంకన్న అధ్యక్షత వహించగా, రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, జిల్లా నాయకులు నాయిని రాజు, డివిజన్ నాయకులు పోలారం ఉప సర్పంచి శ్రీరామ్ కోటయ్యలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు కావస్తుందని, ఎన్నో త్యాగాలతో ఉద్యమాలను నిర్వహించి ఆ ఉద్యమాల్లో ఎంతో మంది అసువులు బాశారని, మన రాష్ట్రం మనకు వస్తే మన నీళ్లు, నిధులు, నియామకాలు మనకు వస్తాయని ఎన్నో కలలు కన్నామన్నారు. ఎంతో మంది త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారానికి వచ్చే ముందు నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగులకు భృతి, వ్యవసాయ రంగానికి 24 గంటలు కరెంటు, పోడు భూములకు పట్టాలు ఇలాంటివి ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని తెలిపారు. అధికారాన్ని చేజిక్కించుకున్న తర్వాత ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలారని విమర్శించారు. ఇప్పటికైనా కేసీఆర్ ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు మంజూరీ చేయాలని, సొంత స్థలం ఉన్న వారికి ఇళ్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారీ ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా, డివిజన్ నాయకులు యదళ్లపల్లి సావిత్రి, అజ్మీర బిచ్చా, గంగాధర భాస్కర్, వాంకుడోత్ అజయ్, సూర్నపాక రామ్మూర్తి, వజ్జా వీరభద్రం, కొర్సా కోటయ్య, శ్రీరామ్ వీరన్న, బుర్ర రాఘవులు, కోరం ముత్తక్క, రజిత, కొర్సా రాధిక, కొర్సా సమ్మక్క, వజ్జా సుక్కమ్మ, వాంకుడోత్ శంకర్, ఇస్లావత్ కోటేష్, తులిషా, యాదగిరి, బండారి సత్యం, ఎర్రయ్య, మోడెం రాంబాబు, బండి నారాయణ, తేలే లక్ష్మయ్య, చొప్పదంటి రాములు, గుగులోత్ భద్రు, భూక్య పాపా, ధరావత్ హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

-----

# మతోన్మాద శక్తుల నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి : కూనంనేని

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

భారతీయ జనతా పార్టీ లాంటి మతోన్మాద శక్తుల నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇల్లెందు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఇల్లెందులోని పాత బస్టాండ్ సెంటర్లోని ఐయితా కాంప్లెక్స్‌లో శుక్రవారం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.సారయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర





కార్యదర్శిగా ఎన్నికైన తర్వాత మొదటి సారి ఇల్లెందు పట్టణానికి రావడంతో కూనంనేని సాంబశివరావుని కరెంట్ ఆఫీస్ సెంటర్ నుంచి పాత బస్టాండ్ సెంటర్ వరకు ద్విచక్ర వాహణ ర్యాలీతో సీపీఐ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన నియోజకవర్గ విస్తృతస్థాయిసమావేశంలో కూనంనేని మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం దేశంలోని బీఎస్ఎన్ఎల్, రైల్వే, ఎల్ఐసీ లాంటి 40 సంస్థలను ప్రవేటు పరం చేసిందని, ప్రవేటీకరణను ప్రోత్సహిస్తూ ఆదాని, అంబాని లాంటి కుబేరులకు దేశాన్ని తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. సింగరేణి సంస్థలో కేంద్రం వాటా 49 శాతం అని, రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శతం అని చెబుతూ సింగరేణిలోని కొన్ని బొగ్గు బ్లాకుల్ని మోదీ ప్రభుత్వం ప్రవేటు పరం చేస్తుందని అన్నారు. సింగరేణి సంస్థలో కార్మికులను తగ్గిస్తూ, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని ప్రోత్సహిస్తుందని విమర్శించారు. దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ తామే హిందువులుగా భావిస్తూ ఓట్ల కోసం హిందువులమని చెప్పుకుంటూ, హిందూ ముస్లింల మధ్య గొడవలు పెడుతూ ఓట్లు అడుగుతున్నారని, అలాంటి పార్టీలను రాష్ట్రంలోకి రానీయకుండా నివారించాలని పిలుపునిచ్చారు. అవసరమైతే దేశాన్ని మతోన్మాదం నుంచి కాపాడటానికి అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఏకమౌతాయని, నిరంతరం ప్రజల కోసం ఆలోచిస్తున్నామని తెలిపారు. ఇలాంటి కమ్యూనిస్టు పార్టీలను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. మునుగోడులో మతోన్మాద బీజేపీ అభ్యర్థిని ఓడించడానికి టీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నామని గుర్తు చేశారు.

### సీపీఐ 40 స్థానాల్లో పోటీ

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో 40 స్థానాల్లో సీపీఐ పార్టీ పోటీ చేస్తుందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని కూనంనేని స్పష్టం చేశారు. సీపీఐ పార్టీ పోటీ చేయదలచుకున్న స్థానాలలో అతి త్వరలో ఎన్నికల కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీతో పొత్తు ఉన్నా, లేకపోయినా నిరంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వ్యతిరేకిస్తూ సీపీఐ ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. ఇల్లెందులో భారత కమ్యూనిస్టు పార్టీ జెండా ఎగరవేయడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిస్తూ ఈ సందర్భంగా నూతనంగా నియోజకవర్గ స్థాయిలో 45 మందితో కమిటీని ఏర్పాటు చేసి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు, తక్కెళ్లపల్లి శ్రీనివాస్, జిల్లా



కార్యదర్శి ఎస్కె సాబీర్‌పాషా, ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి విజయసారధి, రాష్ట్ర నాయకులు అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్, మిర్యాల రంగయ్య, రాష్ట్ర సమితి సభ్యులు కె.సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, కట్టబోయిన శ్రీనివాస్, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, బంధం నాగయ్య, ఉడుత ఐలయ్య, గుగులోత్ కృష్ణ, గుగులోత్ రాంచందర్, ఏపూరి లతాదేవి, నజీర్ అహ్మద్, కుమ్మరి రవీందర్, శంషుద్దీన్, హరీష్‌గౌడ్, చాట్లగణపతి, మంచాల వెంకటేశ్వర్లు, బైరవేని సదానందం, భాస్కర్, బొప్పిశెట్టి సత్యనారాయణ, బొల్లి కొమరయ్య, వడ్ల శ్రీనివాస్, బంటు యాదగిరి, గుగ్గల్ల కృష్ణ, వలి, సాయిరి రాజేశ్వరరావు, దాసరి రాజారామ్, సాంబమూర్తి, బజారు సత్యనారాయణ, కమటం చంద్ర, బంధం లక్ష్మి, దేవరకొండ సుమతి, శ్రీలక్ష్మి, కనకతారలు పాల్గొన్నారు.

# యాదవ యువతకు రుణాలను అందించాలి

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

యాదవుల ఆర్థికంగా, సమాజికంగా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం నిరుద్యోగ యువతకు, ఆర్థికంగా వెనుకబడిన వారికి రుణాలను అందించలని యాదవకుల మండల అధ్యక్షులు పుట్టా ఉపేందర్ అన్నారు. శుక్రవారం అఖిలభారత యాదవ మహాసభ మండల సమావేశంలో మాట్లాడుతూ సొసైట రిజిస్ట్రేషన్ రెన్యూవల్, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి సభ్యత్వ నమోదు చేయించాలని, యాదవులలో చదువుకున్న విద్యార్థులకు ఉపాధి హామీ కింద కార్పోరేషన్ ద్వారా రూ.పది లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. యాదవ్ల ఐక్యత ప్రదర్శన ఏర్పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ ర్యాలీ చేయుటకు జిల్లా స్టీరింగ్ కమిటీ నియోజకవర్గ ఇంఛార్జీ మండల కమిటీ గ్రామ కమిటీ ఏర్పాట్లు చేయుటకు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా



అధ్యక్షులు పర్మేశ్; జిల్లా జనరల్ సెక్రటర మళ్లపు యాకయ్య, కోదాడ శ్రీనివాస్, రామారావు, శంకర్, కార్తీక్ యాదవ్, బిక్షం కోటయ్య, ముడిగ శ్రీనివాస్, పసుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.




## 8న ఇల్లెందులో నాలుగోతరగతి ఉద్యోగుల సంఘం ఎన్నికలు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

తెలంగాణ 4వ తరగతి ఉద్యోగుల సంఘం ఇల్లెందు పరిధిలోని ఇల్లెందు, టేకులపల్లి, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో పనిచేసే 4వ తరగతి ఉద్యోగులకు ఈనెల 8న ఆ సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు ఎస్కె సాధిక్‌పాష తెలిపారు. పట్టణంలోని మెయిన్ రోడ్డు ఉన్నత పాఠశాల ఆవరణలో ఎన్నికలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ రామ్ రవి, వైస్ ప్రెసిడెంట్ కృష్ణ, కార్యదర్శి కె.దినేష్, కోశాధికారి కె.దుర్గాప్రసాద్, సహాయ కార్యదర్శి ఒ.హరిబాబులు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణవేణి హాజరవుతారని, నియోజకవర్గంలోని నాలుగో తరగతి ఉద్యోగులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

## పూసల సంఘం అధ్యక్షుడిగా బండి రాము



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

ఇల్లెందు మండల పూసల కులస్తుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లెందులో సమావేశం నిర్వహించారు. జిల్లా పూసల సంఘం అధ్యక్షుడు పొదిల సర్వయ్య, గౌరవ అధ్యక్షుడు పొదిల రాములు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు సంగు భీమేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ఇల్లెందు మండల పూసల కుల సంఘం అధ్యక్షుడిగా బండి రాముని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా తుపాకుల వెంకటేశ్వర్లు, కోశాధికారి మద్దిశెట్టి ఉప్పలయ్య, న్యాయ సలహాదారుడుగా పసుపులేటి యాకయ్య, కార్యవర్గ సభ్యులు అన్నం సత్యనారాయణ, చేని కృష్ణ, బత్తుల లక్ష్మయ్య, బొశెట్టి గోపి, మర్రి సతీష్, బోసెట్టి రాములమ్మ, గుడ్ల ఉపేందర్, బండి శ్రీహరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఇంటర్మీడియట్ అడ్మిషన్లకై దరఖాస్తు చేసుకోండి

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**



ఇల్లెందులోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో 2023-24 విద్యాసంతవ్సరానికి సంబందించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో అడ్మిషన్లకై దరఖాస్తు చేసుకోవాలని ఎం.హుస్సేన్ తెలిపారు. ఇంటర్ మెదటి సంవత్సరంలో ఎంపీసీ, విభాగంలో 40సీట్లకుగాను ముస్లీం-30, బీసీ-5, ఎస్టీలు-2, ఓసీలు-1, బైపీసీలో 40సీట్లకు గాను ముస్లీం-30, బీసీలు-5సీట్లు, ఎస్టీలు-2సీట్లు, ఓసీలు-1 కేటాయించడం జరిగిందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు పాస్‌ఫోటో సైజ్ ఫోటో, ఆధార్‌కార్డుతో పాటు దరఖాస్తులను నేరుగా కళాశాలలో అందజేయాలని అన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**

తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీవేజ్, ఔట్‌సోర్సింగ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ భద్రాద్రి జిల్లా కోశాధికారి జె.గణేశ్ అన్నారు. శుక్రవారం ఆయన కార్మికులకు మద్దతుగా మాట్లాడుతూ పీఎంహెచ్ వర్కర్లకు 22నెలలుగా వేతనాలు అందక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం డైలీవేజ్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులకు అండగా పీడీఎస్‌యూ ఆందోళనలు చేస్తుందన్నారు. పీఆర్సీ ప్రకారం పీఎంహెచ్ వర్కర్లకు కనీస వేతనంరూ. 15600 పెంచలని డిమాండ్ చేశారు.

# ఘనంగా రాపత్తు ఉత్సవం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భారతదేశంలోనే దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీవైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలలో భాగంగా రాపత్తు ఉత్సవాలలో ఆరవ రోజు స్థానిక తాతగుడి సెంటర్‌లోని గోవిందమండపం వద్ద వైభవోపేతంగా శుక్రవారం స్వామివారి రాపత్తోత్సవం జరిగింది. అధ్యయనోత్సవాలలో ముఖ్యఘట్టాలైన తెప్పోత్సవం, వైకుంఠ ద్వారదర్శనం ముగిసిన అనంతరం జరిగే రాపత్తు ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు శ్రీస్వామి రంగనాయకుల స్వామి వారి అలంకారంలో దర్శనమిచ్చారు. ముందుగా



శ్రీసీతారామచంద్రస్వామి వారు రంగనాయకుల స్వామి వారి అలంకారంలో ఆలయం నుండి స్వామి వారి ఉత్సవమూర్తులను మేళతాళాలతోను, కోలాట నృత్యాలతో, బాణాసంచా వేలుళ్ళతో అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో ఊరేగింపుగా బయలుదేరి భద్రాచలం పురవీధుల మీదుగా భక్తులకు దర్శనమిస్తూ మండపంనకు చేరుకున్నారు. బోనాల శోభనాద్రి, వారి కోడలు సుభద్రల వంశపారపర్యంగా బోనాల గోపాలం, కుసుమ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా బోనాల వారి ఆధ్వర్యంలో ఈ తంతును గత 117 సంవత్సరాలుగా నిర్వహిస్తూ స్వామి వారి సేవలో తరిస్తున్నారు. పూజాకార్యక్రమాల అనంతరం తీర్థప్రసాదాలు భక్తులు అందజేశారు. ఈ కార్యక్రమం మొదలు నుండి చివరి వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తుల కోలాహాల నడుమ జరిగింది. అదేవిధంగా శ్యామ్, కళ్యాణి దంపతులు, శేషు, రాజ్యలక్ష్మి దంపతులు,సుబ్బారావు, రామలక్ష్మి దంపతులు పాల్గొన్నారు.

# వరద ముంపు బాధితులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**-పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మల**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలం, మణుగూరు, కొత్తగూడెం ప్రధాన రహదారి ప్రక్కన ప్రభుత్వ భూమిలో వరద బాధితులు, ఇండ్లు లేని నిరుపేదల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. పోరాట కమిటీ నాయకుడు ఎట్టి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మల మాట్లాడుతూ.. కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 10లో గల ప్రభుత్వ భూమిని వరద ముంపు బాధితులకు, ఇండ్లు లేని నిరుపేదల నివాస స్థలాలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2022 జూలై 17న



ముఖ్యమంత్రి బాధితులకు ఇచ్చిన శాశ్వత పరిష్కారం హామీని వెంటనే నెరవేర్చాలని కోరారు. బూర్గంపహాడ్ మండలం, కృష్ణసాగర్ పరిసర ప్రాంతాలలోని ప్రభుత్వ భూమిని శాశ్వత ఇంటి స్థలాలకు కేటాయించాలని, పినపాక, భద్రాచలం నియోజకవర్గంలోని ఇండ్లులేని నిరుపేదలను గుర్తించి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ ఇండ్లు కట్టించాలని అన్నారు. రెవెన్యూ, ఫారెస్ట్ భూముల మధ్య సరిహద్దులను నిర్ణయించాలన్నారు. సొంతస్థలం ఉన్నవారికి మూడు లక్షలు ఆర్థిక సహకారం హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీరు చేస్తున్న నిరవధిక నిరసన పోరాటానికి ప్రగతిశీల మహిళా సంఘం పూర్తి మద్దతు తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు భానోత్ హుక్య, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పెద్దగోని ఆదిలక్ష్మి, నాయకులు పున్నంచంద్, జక్కం కొండలరావు, ముత్యాల సత్యనారాయణ, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు కొమరం సుజాత, కొమరం భద్రమ్మ, సున్నం భూలక్ష్మి, గజ్జల అలివేలు, పర్సిక రమణ, కురసం రవీందర్, చిడెం ప్రశాంత్, సూరబాక అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి పథకాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## -తెలంగాణ ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్

భద్రాచలం ప్రభాతవార్త:

ఐటిడిఏ ద్వారా నిరుపేదలైన ఆదివాసీ గిరిజన కుటుంబాలకు అమలు అవుతున్న పథకాలు లోటుపాట్లను సవరించుకొని అందరికి అందేలా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ఐటిడిఏ విభాగంలోని యూనిట్ అధికారులతో ట్రైకార్ జీఎం శంకర్రావు, స్టేట్ మిషన్ మేనేజర్ లక్ష్మీప్రసాద్‌తో కలిసి ట్రైకార్, ఎమ్మెస్ఎంఈ, సీఎం గిరి వికాసం ద్వారా గిరిజనులకు అమలవుతున్న పథకాలపై శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేదలైన గిరిజన రైతుల కొరకు సీఎం గిరి వికాసం ద్వారా 100% సబ్సిడితో ఐటీడీఏ పరిధిలోని గిరిజన రైతుల కొరకు 24 గంటల ఉచిత కరెంటుతో పాటు కరెంటు బోరు మోటారు అందించడం



జరుగుతుందని, వారు సక్రమంగా వ్యవసాయం చేసుకొని అధిక లాభాలు పొందేలా చేసే బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని, వారు రైతులకు సలహాలు, సూచనలు, ఇచ్చి అధిక దిగుబడులు సాధించి జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. ఐటిడిఏ పరిధిలోని మారుమూల గ్రామాలలోని నీటి వసతిలేని వ్యవసాయ భూముల కొరకు గ్రౌండ్ వాటర్ వారిచే సర్వే చేసి, రైతులకు వ్యవసాయం చేసుకోవడానికి ఈ ట్రైకార్ సంస్థ బాగా పనిచేస్తుందని అందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమం కోసం ఈ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని, 75 సంవత్సరాల కిందట గిరిజన గ్రామాలలో తండాలలో త్రీఫేస్ కరెంట్ అనేది లేదని, గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్ సహకారంతో గిరిజన ఆవాసానికి ముఖ్యంగా



వ్యవసాయదారులకు త్రీఫేస్ కరెంటు ఇచ్చి 24 గంటల కరెంటు ఉచితంగా అందజేస్తున్నారని, అలాగే రైతులకు పెట్టుబడి కింద సంవత్సరానికి రూ.10 వేలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్‌రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిఎంజిసిసి విజయ్‌కుమార్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, హార్టికల్చర్ అధికారి అశోక్‌కుమార్, ఏఓ భీమ్, ఎస్ఓ సురేష్‌బాబు, ఎడి అగ్రికల్చర్ భాస్కరన్, ఏసీఎంఓ రమణయ్య, ఏటిడిఓ నర్సింగరావు, క్రీడల అధికారి వీరు నాయక్, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులంలో ఐదో తరగతి అడ్మిషన్లు ప్రారంభం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో 2023-24 సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాలకు అడ్మిషన్లు ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభమైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి శుక్రవారం ఒ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల బాలికలు పాఠశాలకు వచ్చి నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చునని లేదా అధికారిక వెబ్సైట్ నందు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. మొత్తం ఖాళీలు 40, మైనార్టీ ఖాళీలు 30, బీసీలు 5, ఓసీలు 1, ఎస్సీ 2, ఎస్టీలు 2 చొప్పున ఖాళీలు ఉన్నాయని అన్నారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, తల్లిదండ్రుల వివరాలు, సంబంధిత ఫోన్ నెంబర్ జత పరచాలని కోరారు.




## స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి




అశ్వారావుపేట టౌన్, జనవరి 6 ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని సిఐటియు జిల్లా నాయకులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. సిఐటియు అనుబంధ అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్నభోజనం, గ్రామీణ ఉపాధి హామీ, ఐకెపి విఓఎలు దేశవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ చల్లా ప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో చాలీచాలని జీతాలతో స్కీమ్ వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని, మోయలేని పనిభారంత కునారిల్లుతున్నారని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక స్కీమ్ వర్కర్లను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తుందని పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాలలో స్కీమ్ వర్కర్లకు ఒకేవిధమైన సర్వీస్ రూల్స్ ఉండాలని, 4 లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి, రూప్సీ, విష్ణు కుమారి, రజని, శ్రవంతి, దుర్గ, వాణి, బేబీ పాల్గొన్నారు.

## పామాయిల్ కర్మాగారాన్ని సందర్శించిన అధికారులు

దమ్మపేట, జనవరి 6 ప్రభాతవార్త:



మండల పరిధిలోని అప్పారావుపేట పామాయిల్ కర్మాగారాన్ని తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ అధికారులు పలువురు సందర్శించడం జరిగింది. ఈ నేపథ్యంలో కర్మాగారంలో ప్రోసెసింగ్ విధానాన్ని, పరిసరాలను పరిశీలించారు. ఫ్యాక్టరీ పరిధిలో రైతులు తీసుకువస్తున్న గెలల వివరాలు, క్రషింగ్ తదితర అంశాలను స్థానిక కర్మాగార అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఫ్యాక్టరీ సామర్థ్యంకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ అధికారి ఎం సురేందర్, సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిపిఐ నియోజకవర్గ స్థాయి సమావేశం

అశ్వారావుపేట రూరల్, జనవరి 6 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలో నేడు భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి సమావేశం జరుగుతుందని సిపిఐ నాయకులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ సత్యసాయి కళ్యాణ మండపంలో జరుగు ఈ వి స్తృత స్థాయి సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, భాగం హేమంతరావు, షాబీర్ పాషా, అయోధ్య, రాంప్రసాద్ తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు.

కావున ఈ సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన పార్టీ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.




# మూడోసారి బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలి

**- ప్రతి గడపకు సంక్షేమ కార్యక్రమాలు**

*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 6*

రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడమే ప్రభుత్వ లక్ష్యమని. 3వసారి బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని ప్రతి గడపకు సంక్షేమ కార్యక్రమాలు వివరాలను తెలుసుకోవాలని ాసనసభ్యులు లావుడ్యా





రాములునాయక్ అన్నారు. శుక్రవారం సిఎంఆర్ ఎఫ్ చెక్కులను 5గురుకి అందజేసారు. మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామ కమిటీల సమన్వయంతో మండల కమిటి పనిచేస్తూ పార్టీ కార్యకర్తలకు మరింత చేరువకావాలన్నారు. ఇక నుండి గ్రామ కమిటీల ద్వారానే ఏవైనా సమస్యలుంటే పరిష్కరించే క్రమంలో చర్యలు తీసుకుంటామన్నారు. సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ తెరాస ప్రభుత్వం దేశానికే మార్గదర్శిగా మారిందన్నారు. తెరాస పార్టీ బిఆర్ఎస్ గా జాతీయ పార్టీగా ఏర్పడి దేశ ప్రజలకు సేవచేసేందుకే జాతీయ రాజకీయాల్లో అడుగు పెట్టిన కెసిఆర్‌ను అందరూ ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ పేరుతో ఆర్థిక సహాయం చేస్తూ ఆదుకుంటుందన్నారు అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటు పడుతుందని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేవిధంగా ప్రతి వంద మందికి ఒక ఇంచార్జిని నియమించబో తున్నట్లు చెప్పారు. మండలంలో కళ్యాణలక్ష్మీ షాదీ ముబారక్, సిఎం ఆర్ఎఫ్ ద్వారా సుమారు రూ., 15కోట్లపై పైగా లబ్ధిదారులు, బాధితులకు అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, తోటకూరి పిచ్చయ్య, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, మల్లెల నాగేశ్వరరావు, మండల రైతుబంధు కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్, ఆత్మ కమిటి మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సర్పంచ్‌లు బానోతు కుమార్, ఎట్టి రజినిరామారావు, ఇస్లావత్ సుజాత, తేజావత్ మంగమ్మ, గుగులోతు మారు సక్రు, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు భూక్యా రంగారావు, ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు ధారావత్‌పాండ్యా



నాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ దారావత్ మంగీలాల్, తెరాస మండల మాజీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న నాయకులు అడ్డగోడ అయిలయ్య, మీడియా కోఆర్డినేటర్ రాంకిషోర్‌నాయక్, తెరాస బిసి సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు ఎస్టీ సెల్ అధ్యక్షులు యర్రబెల్లి రఘు, పేరుపల్లి సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, ఎండి హనీఫ్, షేక్ మజీద్‌పాషా, షేక్ షఫీ, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# కార్యకర్తల్లో జోష్ నింపిన ఎమ్మెల్యే పర్యటన







*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 6*

కారేపల్లిలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీజెండాను ఎంఎల ఏ రాములునాయక్ ఆవిష్కరించారు. మండల పార్టీ అధ్యక్షుడిగా పెదబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ బన్సీలాల్‌లకు బాధ్యతలు అప్పగించి శాలువాతో సనా ్మనించారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో మళ్లీ ఎన్నికల బరిలో ఉంటానని, బారీ మెజార్టీతో కార్యకర్తలు గెలిపించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయడంతోపాటు అందరి సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. పదవులు కాదు. బాధ్యతలు ప్రధానమని పనిచేసే కార్యకర్తకు ఎపుడు సముచిత స్ధానం లభిస్తుందని చెప్పారు. పార్టీ కార్యాలయం నుండి వైఎస్ఎన్ గార్డెన్ వరకు బిఆర్ఎస్ నేతలు,కార్యకర్తలు బారీ ర్యాలీతో నృత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలను నేతలకు జోష్ కలి ్పంచే క్రమంలో వారితో ఎంఎల్ఏ సరదాగా నృత్యాల్లో పాల్గొన్నారు

## ముసలిమడుగు బాలికల పాఠశాలను తనిఖీ చేసిన లాల్‌మహ్మద్



*వైరా, జనవరి06,ప్రభాతవార్త:*

వైరా మండలం ముసలిమడుగు గ్రామంలో ఉన్న బాలికల పాఠశాలను జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేసి వాటి యొక్క నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో ఎట్రాక్ట్ అయి పిల్లలు యొక్క నడవడిక ఎలా ఉండాలి అనే దానిపై విద్యార్థులతో ముచ్చటించి విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు పెడుతుందని, అలాగే ఎంతో దూర ప్రాంతాలను వచ్చి చదువు కొనసాగిస్తున్నారని, కావున విద్యార్థులకు తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదివి మంచి పేరు తెచ్చుకొని అభివృద్ధి చెందాలని అన్నారు.

## తాగునీరు విడుదల చేయాలని వినతిపత్రం



*వైరా, జనవరి06,ప్రభాతవార్త:*

వైరా మండలం రెబ్బవరం గ్రామంలోని 5వ వార్డులో గత సంవత్సర కాలం నుండి మిషన్ భగీరధ త్రాగునీరు రావడం లేదని, దీంతో ఆ ప్రాంతంలోని కుటుంబాల ప్రజలు త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని శుక్రవారం వైరా మండల పరిషత్ కార్యాలయం నందు సిపిఐ నాయకులు యర్రా బాబు,యామాల గోపాలరావు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యర్రా బాబు మాట్లాడుతూ అధికారులు జోక్యం చేసుకొని త్రాగునీటి సమస్యను పరిష్కరించకపోతే కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళతామని పంచాయతీ సెక్రటరీ, సర్పంచ్‌కి చెప్పినా కూడా నేటి వరకు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. వినతిపత్రం అందించిన వారిలో బండారుపల్లి ముత్తయ్య, గారపాటి అశోక్, కొండా, రమక్రిష్ణ, దొబ్బల క్రిష్ణయ్య,యామాల వెంకటరత్నం, బాలకృష్ణ, రహీమున్నీసా, మీరాబీ, సలీమా, వెంకటేశ్వర్లు, వెంకట్రామయ్య,బేగం,కృష్ణయ్య పాల్గొన్నారు.

## నూతన సంవత్సర కాలెండర్ ఆవిష్కరణ

*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 6*

మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం జనవరి 26 నుండి హాత్ సే హాత్ జోడో కార్యక్రమం గోడ పత్రికను టిపిసిసి సభ్యులు దారావత్ రామ్మూర్తి నాయక్ ఆవిష్కరించారు. జనవరి 26 నుండి రెండు నెలల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పాల్గొనాలని పిలుపు నిచ్చారు పేదప్రజల కోసం కాంగ్రెస్‌పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసేలా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి గడపకు ఈ కార్యక్రమాలను చేరవేసే బాధ్యత కార్యకర్తలదేనన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షు రాలు పగడాల మంజుల, సభ్యులు దారావత్ భద్రునాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోతు గోపాల్, ఓం ప్రకాష్, గడ్డం వెంకటేశ్వర్లు, గుమ్మడి నరసింహారావు, వాంకుడోతురవి, భూక్యాబాలు, బానోతుచిన్నా, దారావత్ వీరు హుస్సేన్,భద్రునాయక్, తారాచంద్, ఓంలా పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల సమస్యలు పరిష్కరించాలి



*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 6*

గిరిజన తండాలలో ఉన్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించి పోడు సాగుదారులకు హక్కుపత్రాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు సింగరేణి మండలం చీమలపాడు. నానునగర్‌తండా, రంగురాళ్లబోడు, రేలకాయలపల్లి శివారు తండాల్లో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లమంజూరిచేయాలనిలేనిచో రూ. 5లక్షలు మంజూరి చేయాలన్నారు. గిరిజన కుటుంబాలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించాలని కోరుతూ ఆ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండబోయిన నాగేశ్వరరావు, వజ్జా రామారావు,కె నరేంద్ర, రవి, లెనిన్,శోభన్,రామకోటి, మంగీలాల్, రమేష్, సైదులు పాల్గొన్నారు.

## చిన్నారి సత్యంను ఆశీర్వదించిన మదన్‌లాల్

*వైరా, జనవరి06,ప్రభాతవార్త:*



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో కొమ్ము సైదులు, కొమ్ము నాగమణి దంపతుల కుమారుడు చిన్నారి సత్యం జన్మదిన వేడుకల్లో వైరా మాజీ శాసనసభ్యులు పాల్గొని చిన్నారి సత్యంను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, కొత్తా శారద, తన్నీరు జ్యోతి, తాతా నిర్మల, మేదరమెంట్ల శ్రీనివాసరావు, మాదినేని దుర్గాప్రసాద్, తన్నీరు నాగేశ్వరరావు, కొత్తా వెంకటేశ్వరరావు, నల్లబోలు వెంకటరెడ్డి, వజినేపల్లి చక్రవర్తి, కారుకొండ బోస్, మడిపల్లి కృష్ణ, నల్లగొండ నాని, విలాసాగరం నరేష్, తోటకూర వీరబాబు, యండ్రాతి గోపాలరావు, రంగా సత్యనారాయణ, పుప్పాల అనంతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల్లో సత్తుపల్లి నియోజకవర్గం ఆదర్శం

## - అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 55 కోట్లు మంజూరు..- మంత్రి ప్రశాంత్‌రెడ్డి వెల్లడి

*తల్లాడ, జనవరి 6, ప్రభాతవార్త*

అభివృద్ధి కార్యక్రమాల విషయంలో సత్తుపల్లి నియోజకవర్గం ఆదర్శంగా నిలిచిందని రోడ్లు, భవనాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మల్లారంలో రూ. 9 కోట్ల వ్యయంతో నిర్మించిన మల్లారం టూ గంగదేవిపాడు రోడ్డుకు,



కుర్నవల్లిలో రూ. 6 కోట్లతో నిర్మించే కుర్నవల్లి టూ ఉమ్మడి దేవరపల్లి రోడ్డుకు శంకుస్థాపన చేసిన అనంతరం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సండ్ర నాలుగో సారి ఎమ్మెల్యేగా గెలవగా తాను రెండో సారి ఎమ్మెల్యేగా గెలిచానని, సండ్ర మాత్రం అభివృద్ధి కార్యక్రమాల విషయంలో సంబంధిత మంత్రుల వద్దకు, సీఎం వద్దకు వెళ్ళి నిధులు మంజూరు కోసం పడుతున్న తాపత్రయం వెలకట్టలేనిదని, ఒక్కోసారి చిన్న పిల్లాడిలా వచ్చి నిధులు మంజూరు చేయమని కోరుతున్నారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 15 నుండి రూ. 20 కోట్ల వరకు రోడ్లకు మంజూరు చేయగా సండ్ర మాత్రం కేటీఆర్,



కేసీఆర్‌తో ఫైరవీలు చేయించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించుకున్నారని, ప్రస్తుతం సత్తుపల్లి నియోజకవర్గానికి రూ. 55 కోట్లు నిధులు మంజూరయ్యాయని, ఇంకో రెండు మూడు పనులు మంజూరుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ అభివృద్ధిలో సత్తుపల్లి నియోజకవర్గం అగ్రభాగాన ఉందని, రానున్న రోజుల్లో ఎమ్మెల్యేకు ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్రలు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి రోడ్లు మంజూరు చేయాలని కోరుతుండగా ఎమ్మెల్యే రోడ్లకు నిధులు మంజూరు చేయించారని, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ మండల కేంద్రంలో నాల్గవ లైన్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు చొరవ చూపాలని, సత్తుపల్లి నియోజకవర్గంలో 90 శాతం రోడ్లు, భవనాల శాఖ ఆధీనంలో రోడ్లు ఉన్నాయని కేవలం పది శాతమే పంచాయితీ రాజ్ ఆధీనంలో ఉన్నాయని, అభివృద్ధికి నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్‌రెడ్డి, మెచ్చా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, ఆర్డిఓ సూర్యనారాయణ, తహశీల్దార్ గంటా శ్రీలత, ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, డిసిసిబి చైర్మన్ కూరాకుల



నాగభూషణం, డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపిపి దొడ్డా శ్రీను, జట్పీటిసి దిరిశాల ప్రమీల, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, డి. వెంకటలాల్, దూపాటి భద్రరాజు, సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, సర్పంచ్‌లు దుగ్గిదేవర సామ్రాజ్యం, అయిలూరి లక్ష్మి, ఎంపిటిసి అన్నెం కళావతి, అన్నెం కోటిరెడ్డి, పోతురాజు కోటయ్య, దిరిశాల దాసూరావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, పెరిక నాగేశ్వరరావు, జీవీఆర్ తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ ర్యాలీ.....

అభివృద్ధి కార్యక్రమాలకు పాల్గొనటానికి విచ్చేసిన మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌లకు నాయకులు ద్విచక్ర వాహనాల ర్యాలీతో సభాస్థలికి తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా క్రేన్ ద్వారా పూలమాల వేశారు.




## ఎంబీబీఎస్ ఫీజుకు లక్ష రూపాయలు అందజేసిన వద్దిరాజు



*తల్లాడ, జనవరి 6, ప్రభాతవార్త*

ఇటీవల తల్లాడలో పేదరికంలో ఉన్న ఓ విద్యార్థికి ఎంబీబీఎస్‌లో సీటు రాగా ఫీజు చెల్లిస్తానని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హామీ ఇవ్వగా రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర చేత శుక్రవారం విద్యార్థి తండ్రి కంటే వెంకటేశ్వర్లుకు రూ. లక్ష రూపాయలు అందజేశారు. తల్లాడ గ్రామపంచాయితీలో కార్మికుడిగా పనిచేసే వెంకటేశ్వర్లు కుమారుడు పేదరికాన్ని జయించి ఎంబీబీఎస్‌లో సీటు సంపాదించాడు. మొదటి సంవత్సరం ఫీజుకు డబ్బుల్లేక ఇబ్బందులు పడుతుండగా మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, నీలాద్రి ఆలయ కమిటి డైరెక్టర్ పెరిక నాగేశ్వరరావు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దృష్టికి తీసుకెళ్ళగా ఫీజు వద్దిరాజుతో ఇప్పిస్తానని ఆయన ఇవ్వని పక్షంలో తానే చెల్లిస్తానని హామీ ఇచ్చి శుక్రవారం వద్దిరాజు రవిచంద్రతో ఇప్పించడంతో వెంకటేశ్వర్లు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# చెన్నూరు ప్రజలను కలవడం అదృష్టం: ప్రశాంత్‌రెడ్డి

## - రూ. 5.5 కోట్లతో బీటీ రోడ్డును ప్రారంభించిన మంత్రి వేముల

*కల్లూరు, జనవరి 6, ప్రభాతవార్త*

చెన్నూరు ప్రజలను కలవడం నా అదృష్టం అని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో చెన్నూరు గ్రామం నుండి రంగాపురం వరకు రూ. 5.5 కోట్లతో నూతనంగా నిర్మించిన 5 కిలోమీటర్ల బీటీ రోడ్డును మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ఉన్న మనిషి ఎవరంటే ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యనే అని అన్నారు. సండ్ర తెలివైన వారు, నేర్పరి అనుకున్న మహా నేర్పరి అని అన్నారు. ఆయన నుండి చాలా నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సండ్ర అనుభవంలో నా అనుభవం సగం ఉంటుందన్నారు. రోడ్ల కోసం నిధులు



మంజూరు చేయించమని ఎమ్మెల్యే సండ్ర నా వద్దకు వచ్చి ప్రాధేయపడే వారని సండ్రను కొనియాడారు. ఏదైనా కొత్త కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపడితే అది ఎలా ఉందో తెలుసుకోవడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ మొట్టమొదటిసారిగా ఫోన్ చేసేది ఎమ్మెల్యే సండ్రకే అని అన్నారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు అసూయపడేలా మన ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు చేపడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జిల్లా నాయకులను కడుపులో పెట్టుకుని చూసుకునే బాధ్యత మీ అందరిని అని అన్నారు. ఈ



సందర్భంగా ఇంత పెద్ద ఎత్తున స్వాగతం పలికిన మీ అందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు, ఎంపిలు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూధన్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ఖమ్మం డిసిఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత లేని వారికి ఇచ్చిన టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ నియామకాన్ని రద్దు చేయాలి



*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

పినపాక నియోజకవర్గం బూర్గంపహాడ్ మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పినపాక నియోజకవర్గం ఇన్చార్జి నియామకాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ కనీస అర్హత, సమర్థతలేని వ్యక్తిని ఏకపక్షంగా నియమించటాన్ని నిరసిస్తూ తక్షణమే ఇన్చార్జి పదవిని రద్దుచేసి పినపాక నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని కాపాడాలని కోరుతూ బూర్గంపహాడ్ మండల తెలుగుదేశం పార్టీ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో టిఎన్‌టియుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, ఐటీసీ, పీఎస్‌పీడీ యూనియన్ అధ్యక్షులు కనకమెడ హరిప్రసాద్, టిఎన్‌టియుసీ చైర్మన్ గల్లా నాగభూషయ్య, పార్లమెంటు పార్టీ కార్యదర్శులు వాసిరెడ్డి చలపతిరావు, కంచేటి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ నాయకులు, వట్టం నారాయణదొర, సమన్వయ కమిటీ సభ్యులు కాకర్ల సత్యనారాయణ, తెలుగు యువత మండల అధ్యక్షులు నెట్టెం భాస్కరరావు, తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు ఆకుల పద్మ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అంతోటి గురవయ్య, కొట్టే శ్రీనివాస్, బీసీ సెల్ నాయకులు సాగర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 8న భద్రాద్రిలో భక్తిగీతాల గానలహరి

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ దశమ వార్షికోత్సవం సందర్భంగా ఏఎన్ఎస్ 24టీవీ, భద్రాద్రి స్వరాంజలి ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ ఆదివారం పట్టణంలోని శుభం ఫంక్షన్ హాల్ నందు 111 మంది గాయనీగాయకులతో 11 గంటలపాటు నిర్విరామ సినీ, భక్తి గీతాల గానలహరి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో 2 తెలుగు రాష్ట్రాల నుంచి గాయనీ గాయకులు వచ్చి పాల్గొనున్నారు. ఇప్పటికే 111 మంది గాయనీ గాయకులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. కార్యక్రమానికి సంగీత కళాభిమానులు, కళాకారులు, పట్టణ ప్రము ఖులు, కళా పోషకులు, పాల్గొని జయప్రదం చేయాలని ఆర్గనైజర్లు అనుమాండ్ల నాగరాజు, పోకల శ్రీనివాస్, వనపర్తి పద్మావతి కోరారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ జ్యూరీ మెంబర్, చీఫ్ కో ఆర్డినేటర్ టి.వి.అశోక్ కుమార్ పాల్గొంటున్నారు.

## పిఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



జెపిఎస్ఎస్ మోరంపల్లి బంజర పాఠశాలలో జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత హాజరై పిఆర్‌టీయు మండల పాకెట్ క్యాలెండరు, పిఆర్‌టీయ వాల్ క్యాలెండర్, స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డివి, ప్రధాన కార్యదర్శి రవి, జెపిఎస్ఎస్ మోరంపల్లి బంజర పాఠశాల హెచ్ఎం కెవీ, మండల అధ్యక్షులు శంకర్, ప్రధాన కార్యదర్శి మంగయ్య, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, మండల ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## జాతీయ విద్యావిధానం 2020ను రద్దు చేయాలి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

ఎస్‌టిఎఫ్ఐ, టీఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు చేయాలని, జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలని కోరుతూ జాత కార్యక్రమాన్ని నన్నపనేని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షులు బి.మురళీమోహన్ మాట్లాడుతూ.. జాతీయ విద్యా విధానంతో ఉన్న లోపాలు సవరించాలని, కాషాయకరణ, విద్యా కేంద్రీకరణ విధానాలు వెనక్కి తీసుకోవాలని, కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీం వెంటనే రద్దు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, డి.తావూరియా, ఎస్.విజయ్‌కుమార్, జే.శ్రీను, కోశాధికారి ఆశాలత, రమేష్ చంద్, రమేష్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మధుకాన్ షుగర్స్‌ను సందర్శించిన మంత్రి ప్రశాంతరెడ్డి





నేలకొండపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:
అమ్మగూడెం గ్రామం వద్ద గల మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్‌ని శుక్రవారం రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంతరెడ్డి, ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావుతో కల్సి సందర్శించారు. ఈ సందర్భంగా ఆఫ్యాక్టరీ ఎండి నామా కృష్ణయ్య చెరుకు రైతులతో కల్సి ఘనంగా స్వాగతం పలికారు. చక్కెర కర్మాగారంలో పంచదార తయారీ విధానంను మంత్రి వేముల ప్రశాంతరెడ్డి ఫ్యాక్టరీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మధుకాన్ షుగర్స్ యాజమాన్యం అందిస్తున్న సహయ, సహకారాలు, ప్రోత్సాహకాలను మంత్రి వేముల ప్రశాంతరెడ్డికి స్ధానిక చెరుకు రైతులు వివరించి చెప్పారు. చెరకు రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎంపి నామా నాగేశ్వరరావు, మధుకాన్ షుగర్స్ యాజమాన్యం చేస్తున్న కృషిని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు, మధుకాన్ చీఫ్ జనరల్ మేనేజర్ కోటయ్య, రాజేశ్వరపురం, అమ్మగూడెం గ్రామాల సర్పంచ్‌లు దండా పుల్లయ్య, గండు సతీష్, చెరుకు రైతులు మంకెన వెంకటేశ్వరరావు, యాసా విష్ణువర్ధన్‌రెడ్డి, చింతనిపు సైదులు, రాసాల కనకయ్య, తోటకూరి రవి, జటంగి వెంకటేశ్వర్లు, బోనగిరి కిరణ్, దండా రంగయ్య, నాగరాజు, తన్నీరు కృష్ణమూర్తి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## స్కీం వర్కర్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నేలకొండపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:



స్కీమ్ వర్కర్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోరుతూ స్కీం వర్కర్‌లు నేలకొండపలి ్ల మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం, సమస్యల పరిష్కారం కోరుతూ సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వారు మండల తహసీల్దార్ దార ప్రసాదుకు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో స్కీం వర్కర్‌లు అంగన్‌వాడీలు, ఆశ వర్కర్‌లు, ఎన్‌హెచ్‌ఎంలు, ఫీల్డ్ అసిసెంట్లు, మధ్యాహ్నం భోజన కార్మికులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఎంఇవో రాములు



నేలకొండపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:
2023 నూతన సంవత్సరం క్యాలండర్, డైరీని శుక్రవారం నేలకొండపల్లి లోని మానవ వనరుల కేంద్రం నందు స్ధానిక ఎంఇవో బి.రాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.వెంగళరావు, నేలకొండపల్లి మండల కమిటీ అధ్యక్షుడు టి.గోవిందరావు, ప్రధాన కార్యదర్శి ఎం.రవికిశోర్, సంఘం జిల్లా బాధ్యులు పి.జగన్నాధం, హనుమంతరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి




భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:
దేశవ్యాప్తంగా శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమంలో భాగంగా సిఐటియు భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శనను తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి అనంతరం మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ నాయకురాలు బి.లలిత అధ్యక్షతన జరిగిన సభలో శ్రామిక మహిళా పట్టణ కన్వీనర్ మర్లపాటి రేణుక మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్కీములలో పనిచేస్తున్న వీరికి కనీస వేతన చట్టం ప్రకారం రూ.26వేలు ఇవ్వాలని, స్కీములు ప్రైవేటీకరణ ఆపాలని, ఆమె డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అనేక రకాల సంక్షేమ పథకాలు స్కీములు అంగన్వాడీ, ఐఎపి వివో ఏ, ఆశ, మిడ్ డే మీల్స్, గ్రామీణ ఉపాధి లాంటి అనేక స్కీములలో పనిచేసే మహిళలు బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్యా, వైద్యం, ఉపాధి, ఆరోగ్యం ఇలాంటి నిత్యావసర సౌకర్యాలను సేవలు రూపలం అందించడంలో స్కీం వర్కర్లు అగ్రభాగంలో ఉన్నారని కరోనా కష్టకాలంలో కూడా ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ప్రజలను అంటిపెట్టుకొని సేవలు అదించిన ఘనత వారికే దక్కుతుందని అటువంటి స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అవుతున్నాయని పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెంచాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, స్వచ్ఛంద సంస్థలకు ప్రైవేటు వాళ్లకు స్కీములు అప్పచెప్పడం ఆపాలని, కేంద్ర బడ్జెట్‌లో స్కీములకు నిధులు కోత నిలిపివేయాలని, నిధులు పెంచి బలోపేతం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.నాగరాజు, జి.లక్ష్మీకాంత్, ఎం.వెంకటలక్ష్మి, కళావతి, సీహెచ్.రమాదేవి, యశోద, శ్యామల, అనురాధ, మహేశ్వరి, సీతారత్నం, ఎం.సావిత్రి, బి.సుశీల, లక్ష్మి, మధ్యాహ్న భోజనం వర్కర్స్ నాయకులు కోమల పాల్గొన్నారు.

## 25 నుంచి మూడు రోజు పాటు భక్తరామదాసు జయంతి ఉత్సవాలు

నేలకొండపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:



ఈ నెల 25వ తేదీ నుంచి మూడు రోజుల పాటు నేలకొండ పల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు రామదాసు జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు స్ధానిక భక్తరామదాసు విధ్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి తెలిపారు. భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయం, భక్తరామదాసు విధ్వత్ కళాపీఠం సంయుక్తంగా ఈ జయంతోత్సవాలను జరుపనున్నట్లు ఆయన చెప్పారు. మూడు రోజుల పాటు ఇక్కడి భక్తరామదాసు ధ్యాన మందిరం నందు రామదాసు కీర్తనల ఆలపాన, కచేరీ, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.ఈ ఉత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి, జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్‌లకు ఆహ్వాన పత్రికలను అందచేసినట్లు ఆయన చెప్పారు.

## ఆదర్శప్రాయుడు కొలికపొంగు

నేలకొండపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:



సిపిఎం పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన ఆదర్శప్రాయుడు కొలికపొంగు మైసయ్య అని మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి వెల్లడించారు. తెలంగాణ సాయుధ పోరాటయోధులు మచ్చా వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తిలతో కల్సి సాయుధ పోరాటంలో పాల్గొన్న కొలికపొంగు మైసయ్య సేవలను ఆయన కొనియాడారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు స్వర్గీయ కొలికపొంగు మైసయ్య 13వ వర్ధంతి శుక్రవారం నేలకొండపలి ్ల నందు పట్టణ సిపిఎంశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొలికపొంగు మైసయ్య స్థూపం వద్ద పలువురు సిపిఎం నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, నాయకులు కూచిపూడి శ్రీదేవి, పగిడికత్తుల వెంకన్న, బంగారు, సామాల మల్లికార్జున్, కొలికపొంగు మైసయ్య కుమారుడు కొలికపొంగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిపించండి

### -టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి హరీష్‌రావు ఆదేశాలు



నేలకొండపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:
ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగే విధంగా వైద్య సిబ్బంది చర్యలు చేపట్టాలని వైద్య, ఆర్ధిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు శుక్రవారం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ ద్వారా వైద్య సిబ్బందిని ఆధేశించారు. అలాగే, వైద్యశాఖ పర ంగా అన్ని ప్రోగ్రామ్స్ వంద శాతం పూర్తి చేయాలని ఆయన చెప్పారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రచ్చా శ్రావణ్‌కుమార్, డాక్టర్ నాగమణి, డాక్టర్ సన, సూపర్‌వైజర్‌లు, వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న గర్భిణీస్త్రీసీకి రక్తదానం చేసిన చిన్నపరెడ్డి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
మండలములో మొరంపల్లి బంజర్‌లో నివసించే కురుకుంట్ల చిన్నపరెడ్డి ఇప్పటి వరకు చాలా సార్లు రక్తదానం చేశాడు. జిల్లాలో ఎవరికి అవసరమైనా తనతో పాటు ఇతరుల నుండి రక్తదానం చేయించడంలో ముందుంటాడు. తనకి ఊహ తెలిశాక తన జీవితంలోనే చోటు చేసుకున్న చలించిపోయిన చిన్నపరెడ్డి ఎవరికి రక్తం అవసరమున్నా వెళ్లి ఇచ్చేవాడు. అమ్మ



ప్రాణం పోసి జన్మనిస్తే రక్తదాత తన రక్తంతో మరుజన్మనిస్తాడు. అనడంలో అతిశక్తి లేదు అని అంటున్నారు. అలానే శుక్రవారం 2:30 గంటలకి భద్రాచలం గవర్నమెంట్ హాస్పటల్లో సోంపల్లి గ్రామానికి చెందిన బోరెమ్ అశ్విని గర్భిణీకి అనారోగ్యంతో రక్తం తక్కువ ఉండటంతో వారి మిత్రుడు, ఆయనకి ఫోన్ చేసాడు. అయినా వెంటనే వెళ్ళి బ్లడ్ డొనేట్ చేశారు. ఈ సందర్భంగా చిన్నపరెడ్డి మాట్లాడుతూ.. నాలనే మీరు కూడా రక్తదానం చేయటానికి మన యువకులందరూ ముందుకురావాలి, రక్తమిచ్చి ప్రాణదాతలు మీరు కూడా అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.

## నర్సరీలో మొక్కల పెంపకం పరిశీలన

**కామేపల్లి:** కామేపల్లి మండలం పింజరమడుగు పంచాయతీకి సంబంధించిన 7రకాల రికార్డులను ఎంపిడివో పివిఎస్ఎన్ గుప్తా శుక్రవారం తనిఖీ చేశారు.అనంతరం నర్సరీలో చేపట్టిన మొక్కల పెంపకంను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.తొలుత కొత్తలింగాలలో రహదారికి ఇరువైపుల హరితహారంలో నాటిన మొక్కలను,వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను కూడా ఆయన పరిశీలించి పలు సలహాలు,సూచనలు చేశారు.

## తల, తోక లేకుండా
# రోడ్డు నిర్మాణం



- సగం వేశారు... సగం వదిలారు...

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

కొత్తగూడెం, జనవరి 6 - (ప్రభాతవార్త):

పట్టణంలోని మధురబస్తీ బస్టాండ్ ఎదురుగా ఉన్న శ్రీరామ్ మెన్ లైన్‌లో తల, తోక లేకుండా రహదారి వేసి వదిలేశారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ధ్వజమెత్తారు. శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి మెన్ ఎదురుగా రహదారిపై నిరసన తెలిపారు. మున్సిపల్ పరిధిలో లక్షల రూపాయలు ప్రజాధనం వెచ్చించి నిర్మాణాలు చేస్తున్న ప్రజలకు దేనికి ఉపయోగపడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మధురబస్తీలో బస్టాండ్ నుంచి అప్పారావు బిల్డింగ్ వరకు వెళ్లే రహదారిని పూర్తిగా నిర్మాణం చేయకుండా మొదలుకానీ.. చివర కానీ వేయకుండా మధ్యలో కొంచం వేసి చేతుల దులుపుకున్నారని అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు మొత్తం నిర్మాణం చేయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి గంధం మల్లికార్జున్‌రావు, పట్టన అధ్యక్షుడు బావనరపల్లి కల్యాణ్, మాలోత్ వీరు నాయక్, శనిగరపు నిరంజన్ కుమార్, నాగుల రవికుమార్, అల్లకొండ శరత్‌లు పాల్గొన్నారు.

## మన ఊరు, మన దుకాణం నినాదంతో చిరువ్యాపారులు ముందుకు సాగాలి



కొత్తగూడెం టౌన్, జనవరి 6 - (ప్రభాతవార్త):

ప్రతీ వ్యాపారస్తులు మన ఊరు... మన దుకాణం నినాదంతో సామాజిక బాధ్యత కలిగి ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు. గురువారం రాత్రి పెద్దబజార్‌లోని వల్లపోతు వాసు షాపులో జరిగిన సమావేశంలో పట్టణంలోని సుమారు 110 మంది వ్యాపారస్తులు పాల్గొన్నారు. పట్టణంలోని వస్త్ర, కిరాణ, ఫ్యాన్సీ, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, టైలర్స్, డిస్ట్రిబ్యూటర్స్, శానిటరీ, ప్లైవుడ్, పెయింట్స్ అసోసియేషన్‌కి సంబంధించిన సభ్యులు పాల్గొన్నారు.అ ంతరం వక్తలు మాట్లాడుతూ... జిల్లాలోని ప్రధాన కూడలి వ్యాపారస్తులకు కూడా ఇక్కడ వ్యాపారం చేస్తున్న వారిని, మా ఊళ్లలో కూడా ఈ ప్రచారం చేస్తామని అడుగుతున్నారని, ఇప్పటి వరకు మా ప్రచార ప్రభావం వల్ల పది శాతం నుంచి 20 శాతం వరకు వ్యాపారాలు పెరిగాయని, మన షాపులను మనం పరిరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మొరిశెట్టి భవాని ప్రసాద్, వల్లపోతు వాసు, అనూప్ కండేల్వాల్, పసుమర్తి అనంతం, కొదుమూరు శ్రీనివాసరావు, రాంకా రమేష్, భవహర్ లాల్, కూరా శ్రీధర్, ఆబిద్, పబ్బిశెట్టి కైలాసపతి, వందనపు రవి, విజయ్ రాఠి, మహేష్ జాజు, దారా కిరణ్, చందా మహేష్, జాజు, మొరిశెట్టి అనీష్, కేశా సాయి, డైమండ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన మాలమహానాడు నాయకులు

కొత్తగూడెం టౌన్, జనవరి 6 - (ప్రభాతవార్త):



ఈ నెల 17వ తేదీన రామవరం మాలమహానాడు కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొనాలని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 17వ తేదీన ఉదయం 11 గంటలకు జరిగే ప్రారంభోత్సవానికి పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్, గుడివాడ రాము, పగిడిపల్లి శ్రీకాంత్, దాసరి అశోక్, రాజేందర్, గురుమూర్తి, హరినాథ్, రాజేశ్వరరావు, బడుగు భాస్కర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు 9 మంది ఎంపిక

కొత్తగూడెం స్పోర్ట్స్, జనవరి 6 - (ప్రభాతవార్త):



జిల్లాస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో గెలుపొందిన వారిని వివిధ ఏజ్ గ్రూపుల్లో ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు మన జిల్లా నుంచి తొమ్మిది మంది మాస్టర్ అథ్లెటిక్స్ పాల్గొన్నారు. వీరు రాష్ట్రస్థాయి పోటీల్లో తమ అత్యుత్తమ ప్రతిభను చూపారు. మన జిల్లాకు మొత్తం 23 పతకాలను సాధించారు. వచ్చేనెల నుంచి కోల్‌కత్తాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎనిమిది మంది ఎంపికయ్యారు. వీరిని జిల్లా జనరల్ సెక్రటరీ సముద్రాల శ్రీనివాస్, గోపీచందర్, నాగయ్య, కృష్ణయ్యలు అభినందించారు.

## అఖిలభారత యాదవ జిల్లా స్టీరింగ్ కమిటీని జయప్రదం చేయండి

సుజాతనగర్, జనవరి 6 - (ప్రభాతవార్త):



ఈ నెల 8వ తేదీ ఆదివారం పాత పాల్వంచలోని శివాలయంలో జరిగే అఖిల భారత యాదవ జిల్లా స్టీరింగ్ కమిటీ సమావేశంలో యాదవ సోదరులంతా అధిక సంఖ్యలో హాజరుకావాలని అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు కొడగాని పరమేష్ యాదవ్ అన్నారు., శుక్రవారం మండల కేంద్రంలో సుజాతనగర్ యాదవ సంఘం మండల అధ్యక్షుడు చేతుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం జరిగింది. గొర్రెల సొసైటీ రెన్యువల్ చేయాలని జిల్లా సహకార సంఘం ఎన్నికలు జరిపించాలన్నారు. గోకుల ట్రస్టు చైర్మన్ యాదవ సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు నాగ సీతారాములు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ వల్లపు యాకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కోదాడ శ్రీను, జూలూరుపాడు మండల అధ్యక్షుడు రామారావు, సుజాతనగర్ మండల సెక్రటరీ నాగేశ్వరరావు, కసనబోయిన శ్రీను, మేడల వెంకటేష్, లక్ష్మణ్, నరసింహారావు, రాము పాల్గొన్నారు.

## 19 శాతం ఎంజీబీ సాధించిన బీఎంఎస్

కొత్తగూడెం, జనవరి 6 - (ప్రభాతవార్త):



కోలిండియా 11వ వేతన ఒప్పందంలో బీఎంఎస్ పోరాట ఫలితంగా 19 శాతం మినిమం గ్యారెంటీ బెనిఫిట్ సాధించామని, దీనిద్వారా మొదటి కేటగిరి కార్మికులకు నికర పెరుగుదలకు నెలకు రూ.12,776.19, ఏ1 గ్యాడర్ కార్మికులకు నిరసర పెరుగుదల నెలకు రూ.23,228.04 ఉందని, ఇది బీఎంఎస్ ద్వారానే సాధ్యమైందని నాయకులు చెప్పారు. శుక్రవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 ఇంక్లైన్, జీకేవోసీలో ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన బీఎంఎస్ సమావేశాల్లో బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి మాధవ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ... జేబీసీసీఐలో ఎంజీబీ 19 శాతం ఘన విజయం సాధించడంలో కేంద్ర నాయకులు కోల్ సెక్టార్ ఇంచార్జి లక్ష్మారెడ్డి నాయకత్వంలో పెద్దన్న పాత్ర పోషించారని అన్నారు. సింగరేణిని పరిరక్షించడం కోసం బీఎంఎస్ ముందుంటుందని, కార్మికుల తరపున పోరాడుతుందని అందరికీ తెలిపారు. కార్మికుల సంక్షేమమే కాకుండా పరిశ్రమ ప్రగతి, తద్వారా దేశ అభివృద్ధికి పాటుపడాలనేది బీఎంఎస్ సిద్ధాంతమని అన్నారు. ఈ కార్యక్రమంలో మొగిలిపాక రవి, సంగం చందర్, శ్రీనివాస్, మోహన్, గందం సతీష్, మోహన్, మూర్తి, రాజమొగిలి, భీమా, ఉదయ్, సింగరి శ్రీనివాస్, నర్సింగరావు, యాకూబ్, ఫణి ప్రభాత్‌లు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్లుగా మహిళా ఉద్యోగుల నియామకంపై హర్షం

కొత్తగూడెం, జనవరి 6 - (ప్రభాతవార్త):

జూనియర్ అసిస్టెంట్‌లుగా మహిళా ఉద్యోగులు నియామకంపై టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలన్న సంకల్పంతో సింగరేణిలో ఉద్యోగం చేస్తున్న మహిళా ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి వచ్చిన సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. గతంలో కేసీఆర్ మహిళలకు కారుణ్యంలోను, వితంతువులకు, సింగరేణి సంస్థలో ఉద్యోగ అవకాశం ఇచ్చిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు.

## బాలల సంరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి

- జిల్లా ఎస్పీ వినీత్

కొత్తగూడెం క్రైం, జనవరి 6 - (ప్రభాతవార్త):

ఆపరేషన్ స్మైల్ ద్వారా బాలల సంరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ



బాధ్యతగా పని చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆపరేషన్ స్మైల్ 9లో భాగంగా డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, లేబర్ డిపార్ట్‌మెంట్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, పోలీసులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 5 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతీ సంవత్సరం జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ద్వారా వీధి బాలలను రెస్క్యూ చేసి రెస్క్యూ హోమ్‌కు తరలించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా 14 ఏళ్లలోపు వయస్సు పిల్లలను వీధి బాలలను రెస్క్యూ చేసి వారిని రెస్క్యూహోమ్‌కు తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ నందీరాం, షీటీం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమాదేవి, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ లెనీనా స్వర్ణలత, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్లు అంబేద్కర్, సాధిక్‌పాషా, సుమిత్రా దేవి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హరికుమారి, లీగల్ ఆఫీసర్ శివకుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

**- దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత- మాతృమూర్తి చిలుముల మంగమ్మ జ్ఞాపకార్ధం కుమారుల వితరణ**







**కామేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు తమ తల్లిదండ్రులను గౌరవించాలని సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ పాలు పంచుకోవాలని తాసిల్దార్ కోట రవికుమార్, ఎంపిడివో పివిఎస్ఎన్ గుప్తా, ఎంపివో జివిఎస్, ఎవో బి. తారాదేవి, డాక్టర్లు నెల్లూరి చందన, జి. శిరీష, సర్పంచ్ అజ్మీరా రామదాసు నాయక్ పిలుపు నిచ్చారు. కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం సీనియర్ జర్నలిస్టు చిలుముల శ్రీనివాసరావు, సర్వయ్య, ప్రముఖ సామాజిక వేత్త చిలుముల రమేష్ లు వారి మాతృమూర్తి చిలుముల మంగమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని రోగులకు, గర్భిణీలకు పండ్లను పంపిణీ చేశారు. దివ్యాంగుడు ఆకులరాములుకు తల్లిదండ్రులు చిలుముల భిక్షం, మంగమ్మల జ్ఞాపకార్ధం ట్రై సైకిల్‌ను అందజేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల చేతుల మీదుగా ట్రై సైకిల్‌ను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు కనిపించే ప్రత్యక్ష దైవాలు అన్నారు. మానవ సేవే మాధవ సేవా అన్నారు. సేవా కార్యక్రమాలతోనే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్ధం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. వారిని ఇతరులు ఆదర్శంగా తీసుకుని మరికొన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. సమాజా అభివృద్ధిలో పాలు పంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కెపురం సర్పంచ్ జర్పల రామారావు, పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, గ్రామపెద్దలు అంతోటి అచ్చయ్య, పోలూరి రామచంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య, దీవెల రంగయ్య, భూక్యా శ్రీనునాయక్, రామళ్ల రామ్మూర్తి, జర్పల రమేష్, హెచ్ఇవో బి. దూప్‌సింగ్, పార్మాశిస్టు కొత్తపల్లి కృష్ణారావు, ఎల్‌టి కల్లూరి ఉమామహేశ్వరావు, ఆయుర్వేద విభాగానికి చెందిన శంకర్, హెల్త్ అసిస్టెంట్ గోవిందా తిరుమలయ్య, ఎఎన్ఎం ఎస్. రమాదేవి, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, మిషన్‌భగీరథ సిబ్బంది కనికరపు వినయ్, సంపత్, పేరసాని సందీప్, చల్లా లక్ష్మణ్, తమ్మిశెట్టి సంపత్‌కుమార్, ఎర్రబోయిన కృష్ణయ్య, సామాజిక సేవా కార్యకర్తలు చాగర్ల అంజలి, పాటిబండ్ల ప్రసాద్, ఆలోత్ శివ, భూక్యా దేవి, నూకల కుమారి, ఉమ్మగాని ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ డిప్లొమో ఇంజనీర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక





**కామేపల్లి, ప్రభాతవార్త:** పంచాయతీ రాజ్ డిప్లొమో ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన పొన్నం శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.

శుక్రవారం జడ్‌పిలో నిర్వహించిన ఇంజనీర్స్ అసోసియేషన్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అదే విధంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా రఘుకుమార్, అసోసియేట్ అధ్యక్షులుగా కె. శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా డి. వీరయ్య, జాయింట్ సెక్రటరీగా ఉప్పలయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రామారావు, ఫైనాన్స్ సెక్రటరీగా అప్పారావు ఎన్నికయ్యారు. ఆడిటర్‌గా ఎల్లయ్య, పబ్లిసిటి సెక్రటరీగా శ్రీలక్ష్మీ, టెక్నికల్ సెక్రటరీగాప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా ఎండి ఖాదర్‌పాషా, రామిరెడ్డిలను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నిర్వహించిన నూతన కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిధిగా డిపిఆర్ఈ కెవికె శ్రీనివాసరావు, డిఇఇ కోటేశ్వరావుపాల్గొని ప్రసంగించారు. కమిటి ఉద్యోగుల హక్కుల కోసం పోరాడాలని కోరారు. సభ్యులకు తాము ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. ఈ సమావేశంలో హౌజింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బొగ్గల వెంకటరామిరెడ్డి, పిఆర్ఇంజనీర్లు, ఉద్యోగులు పాల్గొని ప్రసంగించారు. కాగా జిల్లా అధ్యక్షులుగా పొన్నం శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల డిప్లొమో ఇంజనీర్స్, కామేపల్లి మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, రాజకీయ పక్షాల శ్రేణులు, ముచ్చర్ల జాస్తిపల్లి గ్రామస్తులు, మిషన్‌భగీరథ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. సంఘ అభివృద్ధికి, సభ్యుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండాకృషి చేస్తానని నూతనంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీనివాసరావు స్పష్టం చేశారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

## కామేపల్లిలో అయ్యప్ప సత్రం నిర్మాణానికి స్థల సేకరణకు చర్యలు





**కామేపల్లి, ప్రభాతవార్త:** కామేపల్లి అయ్యప్ప భక్తమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన 41 రోజుల నిత్యాన్నదానం కొరకు నగర సంకీర్తన చేయగా స్వాములకు గ్రామ ప్రజలు స్వామి వారికి కానుక రూపంలో హుండీలో వేసిన డబ్బులకు భక్తమండలి శుక్రవారం వేలంపాట నిర్వహించారు. అట్టి పాటను ఖమ్మం వాస్తవ్యులు తాతా నరేష్ రూ.10వేల 18లకు పాడారు. పాట పాడిన తాతా నరేష్‌ని వారి కుటుంబ సభ్యులను అయ్యప్ప స్వామి ఎల్లవేళలా చల్లగా చూడాలని పూజలు చేశారు. ఈ వేలం పాట కార్యక్రమంలో కామేపల్లి అయ్యప్ప భక్తమండలి పీఠం వారు కన్నమాల వెంకటేశ్వర్లు, భాగం రామారావు, కన్నమాల రాంబాబు, కామ వెంకటేశ్వర్లు, తంగిళ్ళపల్లి తిరుపతయ్య, దుపంటి ఉపేందర్, గుగ్గిళ్ళ రవి, గొట్టం మురళి, కాసిబోయిన నవీన్, రాజేష్, హీరాలాల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కాగా ఖర్చులు పోను రూ.62వేలు మిగలడంతో అయ్యప్ప సత్రం నిర్మాణం కు అవసరమయ్యే స్థలంను కొనుగోలు చేయడం జరుగుతుందని భక్తమండలి వెల్లడించింది .సంపూర్ణ సహకారం అందించిన గ్రామస్తులకు, భక్తులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## హత్యకేసులో సాక్షులకు ధైర్యం నింపిన ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, జనవరి 6 - ప్రభాతవార్త:** హత్యకేసులో సాక్షులకు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ధైర్యం చెప్పారు. 2015వ సంవత్సరం డిసెంబర్ నెలలో పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్యకేసులో సాక్షులకు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ధైర్యం నింపారు. నింధితులకు శిక్షపడే విధంగా బాధిత కుటుంబాలకు న్యాయం చేకూరేలా కోర్టులో విచారణలో ఉన్న కేసులో సాక్షులు తమవంతు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. నేరస్తులకు శిక్షపడే విధంగా కృషి చేయడంలో సాక్షుల పాత్ర కీలకమని అన్నారు.

**ఉచిత తరగతుల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం జిల్లాలో తుది పరీక్ష కోసం అర్హత సాధించిన అభ్యర్థులకు ఉచితంగా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు.

## జనం కోసం మనం ఆర్థికసహాయం



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 6:** మణుగూరు మండల కేంద్రంలోని అశోక్‌నగర్‌కు చెందిన శనిగవరపు స్వరూప, ఆమె కూతురు వైద్యఖర్చుల నిమిత్తం జనం కోసం మనం స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.10వేలు ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందసంస్థ ఫౌండర్ గూడూరు కృష్ణారెడ్డి, సభ్యులు పూనాటి ప్రసాద్, కృష్ణంరాజు, నాగేంద్ర పాల్గొన్నారు.

## డీఎస్పీని కలిసిన మున్నూరుకాపు సంఘం నాయకులు



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 6:** మణుగూరు సబ్‌డివిజనల్ పోలీస్‌అధికారి ఎస్వీ. రాఘవేంద్రరావును శుక్రవారం మండల మున్నూరుకాపు సంఘం, ఐక్యకాపు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం, సంఘం క్యాలెండర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వన్నం కృష్ణమోహన్, ప్రధాన కార్యదర్శి గాండ్ల సురేష్, ఐక్యకాపు ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్కూరి సత్యనారాయణ, జక్కం రంజిత్‌కుమార్, ఒట్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## 10న ఆత్మీయసమ్మేళనాన్ని జయప్రదం చేయాలి



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 6:** ఈ నెల 10వ తేదీన మణుగూరు మండలంలో ఆత్మీయసమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరవుతారని పినపాక మాజీఎమ్మెల్యే పాయం, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్యలు తెలిపారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పాయం నివాసం వద్ద నియోజకవర్గంలోని ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 10న జరిగే ఆత్మీయసమ్మేళనం కార్యక్రమానికి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మణుగూరు వైస్‌ఎంపీపీ కేవీ. రావు, సుబ్బారెడ్డి, కీసర శ్రీనివాసరెడ్డి, రమేష్, ఆయా మండలాల నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల శ్రేయస్సే టీబీజీకేఎస్ ధ్యేయం



**మణుగూరు:** సింగరేణి కార్మికుల శ్రేయస్సే టీబీజీకేఎస్ ధ్యేయమని ఆ యూనియన్ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన శుక్రవారం కొండాపురం భూగర్భగని సందర్శించి అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడారు. తొలుత కార్మికులు ప్లేడేల సంఖ్యను పెంచాలని, ఎలక్ట్రీషియన్, మెకానికల్ ఫోర్‌మెన్‌ల కొరత ఉందని, టేండాలు తదితర యాక్టింగన పనులకు వెళుతున్నప్పుడు యాక్టింగ్ ఇవ్వడంలేదని, గోదావరి నీటిని తాగునీటిగా ఇవ్వాలనే తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్నిసమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషిచేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రవూఫ్, డి. వీరభద్రయ్య, నాగెల్లి వెంకటేశ్వర్లు, గంగయ్య, తేజేష్, ప్రసాద్, రంగయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రమేష్, ప్రశాంత్, నవీన్, కిషన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.